


RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం




కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 275 శుక్రవారం, అక్టోబర్ 23 2026, పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

# సర్కారు దవాఖాన్ల రూపుమార్పు ఎప్పుడో.. ఏడాది దాటినా అడుగు ముందుకు పడలే!

**హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి**

ప్రభుత్వ ఆస్పత్రులకు కొత్త రూపం తీసుకొచ్చి.. రోగులకు ప్రైవేటు ఆస్పత్రుల తరహాలో సౌకర్యవంతమైన సేవలు అందించాలన్న వైద్యారోగ్య శాఖ ప్రణాళికకు కాలం కలిసి రావడం లేదు. ఏడాది క్రితం ప్రతిపాదనలు తెరపైకి వచ్చినా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ఆస్పత్రి ఆవరణలోకి వచ్చిన రోగికి ఎక్కడికి వెళ్లాలో వెంటనే తెలిసేలా సమాచార వ్యవస్థ, ప్రత్యేక స్వాగత కేంద్రాలు, సహాయక సిబ్బంది, విభాగాలకు రంగుల గుర్తింపు, డిజిటల్ టోకెన్ విధానం, మెరుగైన వేచి ఉండే ప్రాంతాలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యం ప్రస్తుతం ఫైళ్లకే పరిమితమైంది. ప్రభుత్వ దవాఖాన్ల రూపురేఖలను మార్చే కార్యక్రమాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ ప్రతిష్టాత్మకంగా ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహా ప్రమాణాలతో ఆస్పత్రులను అభివృద్ధి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించేందుకు వైద్యారోగ్య శాఖ అధికారులు కేరళకు వెళ్లి అక్కడి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణ, రోగులకు అందుతున్న సౌకర్యాలను అధ్యయనం చేశారు. అదే తరహాలో రాష్ట్రంలోని ఆస్పత్రుల్లోనూ మార్పులు తీసుకురావాలని భావించారు.




### గాంధీనే తొలి ప్రయోగం

ఈ ప్రణాళికకు సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిని తొలి నమూనాగా ఎంచుకున్నారు. అక్కడ అన్ని మార్పులను ప్రయోగాత్మకంగా అమలు చేసి, ఫలితాలను బట్టి రాష్ట్రంలోని మిగిలిన ఆస్పత్రుల్లో అదే విధానాన్ని విస్తరించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఒక ప్రైవేటు నిర్మాణ రూపకల్పన సంస్థకు నమూనా డిజైన్లు, త్రీడీ నమూనాలు సిద్ధం చేసే బాధ్యత అప్పగించారు. అయితే సంస్థ అందించిన ప్రతిపాదనలు ఆశించిన స్థాయిలో లేవన్న అభిప్రాయంతో అధికారులు వాటిని ఆమోదించలేదు. కొత్త సంస్థ నుంచి ప్రత్యామ్నాయ రూపకల్పన తీసుకోవాల్సి ఉన్నా.. ఆ ప్రక్రియలోనూ జాప్యం ఏర్పడింది. శాఖల మధ్య సమన్వయం కొరవడటం, నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం కావడంతో గాంధీ ఆస్పత్రిలో ప్రతిపాదించిన పైలట్ పనులు కూడా మొదలు కాలేదు.

### 202 ఆస్పత్రులకు మార్పులు

రాష్ట్రంలోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలో ఉన్న మొత్తం 202 ప్రభుత్వ ఆస్పత్రులను ఈ బ్రాండింగ్ ప్రణాళికలోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలిదశలో 84 ప్రధాన ఆస్పత్రుల్లో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో వైద్య విద్యా విభాగం పరిధిలోని 44, ద్వితీయ ఆరోగ్య సేవల పరిధిలోని 40 ఆస్పత్రులు ఉన్నట్లు అధికారులు ప్రణాళిక రూపొందించారు.

ఆస్పత్రి ప్రధాన ద్వారం వద్దే రోగులకు అవసరమైన సమాచారం అందించేలా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని భావించారు. నిరక్షరాస్యులు సైతం ఓపీ, ప్రయోగశాల, అత్యవసర విభాగం, ఫార్మసీ, పిల్లల వార్డులను సులభంగా గుర్తించేలా రంగుల ఆధారిత సూచనలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఆస్పత్రుల్లో రోగులు ఎక్కువసేపు నిలబడకుండా డిజిటల్ టోకెన్ విధానం అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు.

### పిల్లల వార్డులకు ప్రత్యేక ఆకర్షణ

చిన్నారుల విభాగాల్లో వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చేందుకు గోడలపై ఆకర్షణీయమైన చిత్రాలు ఏర్పాటు చేయడం, రోగులు, వారి సహాయకులు వేచి ఉండే ప్రాంతాలను మెరుగుపరచడం కూడా ప్రణాళికలో భాగంగా ఉంది. ఆస్పత్రి ప్రవేశం నుంచి వైద్య సేవలు పొందే వరకు రోగికి ఎలాంటి అయోమయం లేకుండా మొత్తం వ్యవస్థను ఒకే నమూనాలో తీర్చిదిద్దాలన్నది అధికారుల ఉద్దేశం.

### ప్రపంచ బ్యాంకు నిధులపైనే ఆధారం

ఇంతటి భారీ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల విషయంలో మాత్రం చిక్కులు కొనసాగుతున్నాయి. ప్రపంచ బ్యాంకు నుంచి రుణం పొందేందుకు చేపట్టాల్సిన ప్రక్రియ, కేంద్రస్థాయి అనుమతులు తదితర అంశాల్లో జాప్యం చోటుచేసుకున్నట్లు సమాచారం. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించకపోవడంతో ప్రపంచ బ్యాంకు నిధుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఒకవైపు కొత్త రూపురేఖలతో ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్దుతామని చెబుతున్నా.. మరోవైపు ఇప్పటికే ఉన్న ఆస్పత్రుల్లో నిర్వహణ, మౌలిక వసతుల సమస్యలు కొనసాగుతున్నాయి. కనీసం ప్రయోగాత్మకంగా గాంధీ ఆస్పత్రిలోనైనా పనులు ప్రారంభించి, అక్కడి నమూనాను రాష్ట్రంలోని ఇతర ఆస్పత్రులకు విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు. నిధుల సమస్యను సాకుగా చూపకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు సమకూర్చి ప్రణాళికను పట్టాలెక్కించాలని అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణ జూడాల. కోరికలు వెంటనే నెరవేర్చండి

**(హైదరాబాద్ జోర్ధార్ హెల్త్ ప్రతినిధి )**

**1. రాష్ట్రవ్యాప్తంగా వైద్యుల ఐక్య కవాతు:**

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఇంటర్న్ షిప్ చేస్తున్న విదేశీ వైద్య పట్టభద్రులు అందరూ హైదరాబాద్ లోని జలవిహార్ వద్ద సమావేశమయ్యారు. అక్టోబర్ 17న సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల 30 నిమిషాల వరకు జలవిహార్ నుండి ప్రజా వేదిక వరకు శాంతియుతంగా కవాతు నిర్వహించారు. ఈ కవాతులో వారు తమ సమస్యలను, తమ వ్యక్తిగత అనుభవాలను, భత్యంలో అసమానతలు మరియు ఇంటర్న్ షిప్ పరిస్థితులపై ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలకు, మాధ్యమ ప్రతినిధులకు వివరించారు.

**2. మూడు ప్రధాన డిమాండ్లు:**

**మొదటి డిమాండ్ – సమాన భత్యం:**

భారతీయ వైద్య పట్టభద్రులతో సమానంగా, అర్హులైన విదేశీ వైద్య పట్టభద్రుల ఇంటర్న్ లకు కూడా నెలకు 29,792 రూపాయల భత్యం చెల్లించాలి.

రెండవ డిమాండ్ – పెండింగ్ బకాయిల విడుదల:

జనవరి 2026 నుండి ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న అర్హులైన బకాయిలన్నింటినీ సమాన భత్యం రేటు ప్రకారం వెంటనే విడుదల చేయాలి.

మూడవ డిమాండ్ – ప్రతీకార చర్యలు వద్దు:

శాంతియుతంగా నిరసన తెలిపినందుకు ఇంటర్న్ షిప్ కాలాన్ని అన్యాయంగా పొడిగించడం లేదా శిక్షార్హమైన చర్యలు తీసుకోవడం చేయకూడదు.

**3. ప్రభుత్వానికి విజ్ఞప్తి – లిఖితపూర్వక ఉత్తర్వులు ఇవ్వాలి:**

ఈ డిమాండ్లను పరిష్కరించడానికి ఆరోగ్య శాఖ మరియు సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని, అధికారిక లిఖితపూర్వక ప్రభుత్వ ఉత్తర్వును వెంటనే జారీ చేయాలని ఇంటర్న్ లు వేడుకుంటున్నారు. తమ న్యాయమైన డిమాండ్లు అధికారిక లిఖితపూర్వక హామీ ద్వారా నెరవేరే వరకు తమ శాంతియుత పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కవాతు తెలంగాణ విదేశీ వైద్య పట్టభద్రుల ఐక్యతను, న్యాయం కోసం వారి పట్టుదలను చాటి చెప్పింది.

# భూదాన్ భూముల వివరాలను వెంటనే అప్‌డేట్ చేయాలి

- జీవో 59, అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి
- భూ రీసర్వే ప్రక్రియను తహసీల్దార్లు పర్యవేక్షించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి




**హనుమకొండ, అక్టోబర్ 22 :**

జిల్లాలోని భూదాన్ భూముల వివరాలను భూభారతి పోర్టల్‌లో త్వరితగతిన నవీకరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రెవెన్యూ సంబంధిత అంశాలు, భూ రీసర్వే ప్రక్రియపై ఆర్డీవోలు, భూముల కొలతల శాఖ అధికారులు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జీవో నంబర్ 59, అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. భూములకు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. భూభారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను తహసీల్దార్లు స్వయంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. భూ రికార్డుల నవీకరణలో జాప్యం లేకుండా చూడాలని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారుఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, భూముల కొలతల శాఖ ఏడీ నూర్ సింగ్, వివిధ మండలాల తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# పత్తి బేళ్ల లెక్కతో కోట్ల వసూళ్లు.. జిన్నింగ్ మిల్లర్లలో గుబులు!

**హైదరాబాద్, జోర్ధార్ ప్రతినిధి:**

జిన్నింగ్ మిల్లుల నుంచి అసోసియేషన్ పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు పత్తి వ్యాపార వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. మిల్లులు కొనుగోలు చేసిన పత్తి బేళ్ల సంఖ్యను లెక్కగా తీసుకుని ఒక్కో బేలుకు రూ.50 చొప్పున చెల్లించాలని ఒత్తిడి తెచ్చినట్లు కొందరు మిల్లర్లు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇవ్వకపోతే ప్రభుత్వ శాఖల తనిఖీలు, కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ భయపెడుతున్నారని వారు చెబుతున్నారు. గత సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 336 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోళు జరిగినట్లు తెలుస్తోంది. దాదాపు 30 లక్షల బేళ్ల వరకు కొనుగోళ్లు జరిగిన నేపథ్యంలో బేళ్ల లెక్కన వసూళ్లకు లక్ష్యాలు నిర్ణయించినట్లు మిల్లుల వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఒక్కో బేలుకు రూ.50 చొప్పున లెక్కిస్తే సుమారు రూ.15 కోట్ల వరకు మొత్తం వస్తుందని, కొన్ని మిల్లుల నుంచి అదనంగా వసూలు చేయడంతో ఈ మొత్తం రూ.20 కోట్ల వరకు చేరిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసోసియేషన్ భవన నిర్మాణం, ఇతర కార్యక్రమాల పేరుతోనూ మిల్లుల నుంచి అదనపు మొత్తాలు సేకరించినట్లు కొందరు మిల్లర్లు చెబుతున్నారు. ఇప్పటికే పత్తి కొనుగోళ్లు, విద్యుత్, కార్మికులు, నిర్వహణ ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న తమపై ఇలా తరచూ కొత్త పేర్లతో ఆర్థిక భారం మోపడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. వసూలు చేసిన మొత్తాలకు పూర్తిస్థాయి లెక్కలు చూపించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా.. వసూలైన సొమ్ములో సుమారు రూ.10 కోట్లు ఒక కీలక నేత వద్ద, మరో రూ.5 కోట్లు ఇంకో కీలక నేత వద్ద ఉన్నాయన్న ప్రచారం మిల్లుల వర్గాల్లో జరుగుతోంది. అయితే ఈ మొత్తాలకు సంబంధించి అధికారిక ధ్రువీకరణ లేదు. ప్రభుత్వ పెద్దలు, మంత్రులు, మార్కెటింగ్ శాఖ, భారత పత్తి సంస్థ అధికారులకు ముట్టజెప్పాల్సి ఉంటుందని చెప్పి వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. దీంతో అసలు ఈ సొమ్ము ఎవరి కోసం సేకరిస్తున్నారు? ఎక్కడ జమ చేస్తున్నారు? అన్న ప్రశ్నలు మిల్లర్లలో తలెత్తుతున్నాయి. మరోవైపు జిన్నింగ్ మిల్లుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ప్రచారాన్ని రాష్ట్ర జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమేశ్ ఖండించారు.




అసోసియేషన్‌లోని వ్యతిరేక వర్గం కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని తెలిపారు. దీంతో ఒకవైపు కోట్ల రూపాయల వసూళ్లపై ఆరోపణలు వెల్లువెత్తుతుండగా.. మరోవైపు అవన్నీ అవాస్తవమని అసోసియేషన్ స్పష్టం చేస్తుండటంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. వసూళ్లకు సంబంధించిన లెక్కలు, నిధుల వినియోగంపై స్పష్టత వస్తేనే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# క్యూవీఎస్ఈ యాప్‌తో ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు.. అప్రమత్తంగా ఉండాలి

**వరంగల్, అక్టోబర్ 22:**

ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత హెచ్చరించారు. క్యూవీఎస్ఈ యాప్ ద్వారా పెట్టుబడి మోసాలు జరుగుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర సైబర్ క్రైమ్ విభాగాలు హెచ్చరించాయని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా మోసాలకు సంబంధించి తెలంగాణలో ఇప్పటికే 56 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. సైబర్ నేరగాళ్లు బాధితులతో క్యూవీఎస్ఈ యాప్ ఏపీకే ఫైల్‌ను డౌన్‌లోడ్ చేయించి, బైనాన్స్ ఎక్స్ఛేంజ్ ద్వారా నగదును క్రిప్టోకరెన్సీగా మార్చి పెట్టుబడి పెట్టాలని ప్రలోభపెడుతున్నారని తెలిపారు. కనీసం 500 యూఎస్‌డీటీ (సుమారు రూ.54 వేలు) పెట్టుబడి పెడితే ఒక శాతం లాభం వస్తుందని, ఇతరులను చేర్పిస్తే రిఫరల్ బోనస్‌లు ఇస్తామని నమ్మిస్తున్నారని వివరించారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే పథకాలను నమ్మవద్దని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే యాప్‌లు, ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. అనుమానాస్పద ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో పెట్టుబడులు పెట్టవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ శ్వేత సూచించారు. అప్రమత్తతతోనే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు.

శుక్రవారం, అక్టోబర్ 23 2026
RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



## తెలంగాణ రక్షణ సేన జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా
# బండారి సుమన్ పటేల్

- పార్టీ బలోపేతానికి,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:**తెలంగాణ రక్షణ సేన పార్టీ హనుమకొండ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పలివెల్పుల దుర్గానగర్ కాలనీకి చెందిన బండారి సుమన్ పటేల్ నియమితులయ్యారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు ఈబాధ్యతలుఅప్పగించారు. 2013 నుంచి కల్వకుంట్ల కవిత అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ జాగృతిలో క్రియాశీలకంగా పనిచేసిన సుమన్ పటేల్. గతంలో వర్ధన్నపేట నియోజక వర్గ కన్వీనర్గా, జిల్లా అధికార ప్రతినిధిగా, వరంగల్ అర్బన్ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా పలు బాధ్యతలు నిర్వహించారు.
తెలంగాణ రక్షణ సేన ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యలపై పోరాడుతున్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్య క్షురాలు కల్వకుంట్ల కవితతో పాటు నవీనాచారి, రూప్ సింగ్, ఇస్మాయిల్, కోరబోయిన విజయ్ కుమార్, శ్రీకాంత్ గౌడ్,మాధవి,హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వరరావు లకు సుమన్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు.
తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వం నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని,పార్టీ బలోపేతానికి, అంకితభావంతో కృషి చేస్తానని సుమన్ పేర్కొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు సమష్టి కృషి చేయాలి

- ఎల్‌సీడీసీ సర్వే ప్రారంభించిన డీఎంహెచ్‌ఓ



**హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:**కుష్టు వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య పిలుపునిచ్చారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో లెప్రసీ కేసుల గుర్తింపు ప్రచార కార్యక్రమం (ఎల్‌సీడీసీ) సర్వేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే వైకల్యాలను నివారించడంతోపాటు వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించాలని, అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలకు పంపించాలని సూచించారు. కుష్టు వ్యాధికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు, చికిత్స ఉచితంగా అందిస్తారని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపవద్దని కోరారు. అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు మాట్లాడుతూ, కుష్టు వ్యాధి వంశపారంపర్యంగా వచ్చేది కాదని, బహుళ ఔషధ చికిత్స (ఎండీటీ) ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించి ఆరోగ్య సిబ్బందికి అవసరమైన సమాచారం అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ స్పందన,హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, డీపీఎంఓలు రవీందర్, ఎల్లయ్య,దేవ్ సింగ్, సీహెచ్‌ఓ జునేధి, సూపర్‌వైజర్లు,ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూభారతి రీసర్వేతో
# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



- రైతులందరికీ భూధార్ కార్డులు,ఎల్‌పీఎం మ్యాప్‌లు
- రైతులు సహకరించాలి
- ఏడీ కిషన్ రావు

**హుజూరాబాద్,(జోర్దార్ ప్రతినిధి):**భూభారతి డిజిటల్ రీసర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కరీంనగర్ జిల్లా సహాయ సంచాలకులు (ఏడీ) కిషన్ రావు తెలిపారు. హుజూరాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో గురువారం సర్పంచ్ పెరుమాండ్ల హైమావతి-భిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన రెండో గ్రామసభలో ఆయన మాట్లాడారు. వందేళ్ల నాటి భూ రికార్డులు దెబ్బతినడంతో భూముల విస్తీర్ణాలు, సరిహద్దుల్లో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఆధునిక రోవర్ సాంకేతికతతో డిజిటల్ రీసర్వే చేపడుతున్నట్లు వివరించారు. కాట్రపల్లి పరిధిలో 1,283 ఎకరాల 8 గుంటల భూమి, 337 సర్వే నంబర్లు, 845 ఖాతాలు ఉన్నాయని తెలిపారు. తొలుత గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, శిఖం, గ్రామకంఠం భూములను సర్వే చేసి, అనంతరం పట్టా భూములను కొలుస్తామన్నారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రతి రైతుకు భూధార్ కార్డుతో పాటు క్యూఆర్ కోడ్‌తో కూడిన ల్యాండ్ పార్సెల్ మ్యాప్ (ఎల్‌పీఎం) అందజేస్తామని తెలిపారు. కొలతల్లో తేడాలుంటే నోటీసులు జారీ చేస్తామని, అభ్యంతరాలపై అప్పీల్ చేసుకునేందుకు 60 రోజుల గడువు ఉంటుందని చెప్పారు. రైతులు తమ భూ పత్రాలు, ఆధార్ కార్డుతో పాటు అవసరమైన వివరాలు అందించి సర్వేకు సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే వెంకటరత్నం, మండల సర్వేయర్ వంశీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లక్ష్మారెడ్డి, జీపీవో, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

# గూడూరులో అభివృద్ధి పనులను
# పరిశీలించిన ఝాన్సీరాణి



**కమలాపూర్,(జోర్దార్ ప్రతినిధి)**కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో పేదలకు పంపిణీ చేసినలో బ్యాలెన్స్ పనుల్లో భాగంగా చేపడుతున్న శానిటేషన్, విద్యుత్ పనులను కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తూటం ఝాన్సీ రాణి రవీందర్ పరిశీలించారు.
హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు గురువారం ఆమె పనుల పురో గతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాక చంద్రమౌళి, భాషబోయిన రమే ష్, డైరెక్టర్లు గట్టు శ్రీధర్, జనగాని శివకృష్ణ, ఆకినపల్లి భిక్షపతి, మిల్కూరు శ్రీనివాస్, కిన్నెర కృష్ణమూర్తి, నీగ్గుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ




**వికారాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**వికారాబాద్ జిల్లా కోటపల్లి మండలం బుగ్గపూర్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ రమావత్ అనిత రమేష్ నాయక్, వైస్ చైర్మన్ మధులత ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సబ్సిడీ విత్తనాల పంపిణీతో రైతులపై ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. నాణ్యమైన విత్తనాలను సకాలంలో వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. సబ్సిడీ విత్తనాలు పొందాలనుకునే రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## రబీలో వరికి బదులు
# ఆరుతడి పంటలు సాగు చేయాలి




**కమలాపూర్,(జోర్దార్ ప్రతినిధి)**ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో వచ్చే రబీ సీజన్‌లో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు, కూరగాయల సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ సూచించారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, వ్యవసాయ శాఖ సంయుక్తంగా గూడూరు రైతు వేదికలో నిర్వహించిన భూమి, సాగు సంరక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వ హించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ, నీటి వినియోగం ఎక్కువగా ఉండే పంటల సాగుతో రైతులు నష్టపోకుండా ప్రభుత్వ సూచనలు పాటించాలని కోరారు.
ఎల్‌నినో ప్రభా వాన్ని సమష్టిగా ఎదుర్కొనేందుకు రైతులు ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, వ్యవసాయ శాఖ అధికారు లు,రైతులు పాల్గొన్నారు.

# అల్లం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా



**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:**ఎర్రవల్లి మండలం వేముల శివారులోని 44వ జాతీయ రహదారిపై గురువారం అల్లం లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడింది. బెంగుళూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని సమాచారం. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.

# కొమరం భీమ్ చరిత్రను
# అక్షరబద్ధం చేసిన రచయితలు






**భీమదేవరపల్లి,(జోర్దార్ ప్రతినిధి)**'జల్, జంగల్, జమీన్' నినాదంతో పోరాడిన ఆదివాసీ యోధుడు కొమరం భీమ్ చరిత్రను ప్రజలకు పరిచయం చేసిన రచయితలు అల్లం రాజయ్య, శనిగరం వెంకటేశ్వర్లు (సాహు) ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందినవారు కావడం విశేషం. వీరిద్దరూ సంయుక్తంగా రచించిన 'కొమరం భీమ్' చారిత్రక నవల ఆదివాసీల పోరాటాన్ని, భీమ్ ధైర్యసాహసాలను ప్రతిబింబించింది.
హుజురాబాద్ సమీపంలోని మాణిక్యపూర్‌కు చెందిన సాహు ఆదివాసీ ప్రాంతాల్లో పనిచేస్తూ గోండు ప్రజల జీవన విధానాన్ని అధ్యయనం చేశారు.
కొమరం భీమ్ జయంతి సందర్భంగా ఆ ఇద్దరు రచయితల సాహిత్య సేవలను పలువురు స్మరించుకుంటున్నారు.

# కులం పేరుతో దూషించి దాడి

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు

**కరీంనగర్ జిల్లా,(జోర్దార్ ప్రతినిధి)**కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారనే ఫిర్యాదుతో నలుగురిపై పోలీసులు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలో ఈ ఘటన చోటుచేసుకుంది.
వినాయకనగర్‌కు చెందిన బోగం లోకేష్ (17)పై ఈ నెల 20న రాత్రి తిప్పర్తి అఖిల్ సాయి, చీర వేణు, తిప్పర్తి జగదీశ్వర్ చారి, చీర బాలు కులం పేరుతో దూషిస్తూ కర్రలతో దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన బోగం అవినాష్‌పై కూడా దాడి చేసినట్లు తెలిపారు.
చికిత్స అనంతరం లోకేష్ అక్టోబర్ 21న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అయిజ మున్సిపాలిటీలో
# పండుగల సాయన్న జయంతి వేడుకలు




**జోగులాంబ గద్వాల,(జోర్దార్ ప్రతినిధి)**తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన ప్రజా బహుజన యోధుడు పండుగల సాయన్న జయంతి వేడుకలను అయిజ మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు,జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,కౌన్సిలర్లు డాక్టర్ కృష్ణ, రజాక్,కోఆప్షన్ సభ్యుడు మౌల, ఎమ్మార్పీఎస్ దండోరా నాయకులు ఆంజనేయులు,
అశ్వ పెద్దయ్య,పాగుంట అశోక్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులంతా ఎమ్మెల్సీ
# ఓటు నమోదు చేసుకోవాలి



- బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు డాక్టర్ బండి రజినీకుమార్ పిలుపు

**హసన్‌పర్తి,(జోర్దార్ ప్రతినిధి)**నల్గొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్‌ఎస్ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు డాక్టర్ బండి రజినీకుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లి గ్రామంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. 2023 నవంబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు నమోదు చేసుకుని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల ఓటు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బైరాన్‌పల్లి గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బైరి మధుకర్ రెడ్డి, బీఆర్‌ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ ఇన్‌చార్జి జెట్టి రాజేందర్,మాజీ సర్పంచ్ కుందూరు సాంబరెడ్డి, కావేటి రవీందర్,జెట్టి రఘుపతి,భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,కావేటి రాజయ్య,కేతిపెల్లి సురేష్, మార్తా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సమస్యలపై కేటీఆర్‌తో ఎంపీ రవిచంద్ర చర్చ



**రుద్రంపూర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ రవిచంద్రతో పాటు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) అధ్యక్షుడు రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, నాయకులు వీరభద్రం, ఊకంటి ప్రభాకర్ రావు, జి.కె. సంపత్ కుమార్, నాగెల్లి వెంకటేశ్వర్లు, గడప రాజయ్య, జాఫర్ తదితరులు సింగరేణిలో నెలకొన్న సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. కార్మికులకు సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధించి ఈ సమావేశంలో చర్చ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# వీణవంక ఎంపీడీవోగా లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి

■ మండల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందన్న ఆశలు




**(వీణవంక జోర్దార్ ప్రతినిధి)**వీణవంక మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా వ్యవహరిస్తున్న కేశవపట్నం ఎంపీఓ ప్రభాకర్ స్థానంలో ఆయన నియమితులయ్యారు.
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ విజిలెన్స్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర్ రెడ్డిని వీణవంక ఎంపీడీవోగా నియమిస్తూ జిల్లా అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నూతన అధికారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంపీడీవో రవి సుధాకర్, ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రభాకర్, సూపరింటెండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దసరా తెచ్చిన ఆనందం.. మిగిల్చిన అప్పులు!

■ పది రోజుల పండుగ.. పది నెలల అప్పులు!
■ వ్యాపారులకు కాసుల వర్షం..సామాన్యుడికి ఆర్థిక భారం

దసరా పండుగ వచ్చిందంటే పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా సందడే. కొత్త బట్టలు, పూలు, పండ్లు, మిఠాయిలు, చికెన్, మటన్ కొనుగోళ్లతో మార్కెట్లు కిటకిటలాడుతాయి. బంధుమిత్రుల కలయికలు, విందులు, వినోదాలతో పండుగ వాతావరణం నెలకొంటుంది. ఈ సమయంలో వస్త్ర దుకాణాలు, చికెన్, మటన్ షాపులు,కిరాణా దుకాణాలు,ఇతర వ్యాపారాలు కళకళలాడుతాయి.మద్యం విక్రయాలు పెరగడంతో ప్రభుత్వానికి కూడా భారీగా ఆదాయం సమకూరు తుంది.అయితే పది రోజుల పండుగ సంబరాల వెనుక సామాన్య కుటుంబాల ఆర్థిక కష్టాలు దాగి ఉంటున్నాయి. తమ ఆదాయాన్ని,ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోకుండా కొందరు అప్పులు చేసి మరీ కొత్త బట్టలు కొనడం,విందులు ఏర్పాటు చేయడం, ఆర్భాటాలకు ఖర్చు చేయడం పరిపాటిగా మారుతోంది.పండుగ సమయంలో ఆనందంగా గడిపినా,ఆ తర్వాత అప్పులు తీర్చేందుకు నెలల తరబడి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రోజువారీ కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు,ఇంటి ఖర్చులకుకేటాయించాల్సిన డబ్బును పండుగల కోసం వెచ్చించడంతో ఆర్థిక భారం మరింత పెరుగుతోంది.ద
మరోవైపు మద్యం మత్తులో గొడవలు,కుటుంబ కలహాలు,రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడం పండుగ సంతోషాలను విషాదంగా మారుస్తోంది.కుటుంబ సభ్యు లతో ఆనందంగా గడపాల్సిన సమయం కొందరి నిర్లక్ష్యం కారణంగా సమస్యలకు దారితీస్తోంది. పండుగల పేరుతో చేసే అనవసర ఖర్చులు, మద్యపానానికి బానిస కావడం వల్ల కుటుంబ ప్రశాంతత కూడా దెబ్బతింటోంది.

**రావణుడు దహనమైనా.. అప్పుల రావణుడు మిగిలే ఉన్నాడు!**

అనే సందేశం నేటి పరిస్థితులకు అద్దం పడుతోంది.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా ప్రతి కుటుంబంలో సంతోషాన్ని నింపాలి.ఆ సంతోషం పండుగ తోనే ముగియకుండా కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి కూడా తోడ్పడాలి.అందుకే ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చు చేయడం, అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వడం,అప్పులు చేసి ఆర్భాటాలకు పోకుండా ఉండడం ప్రతి ఒక్కరికీ అవసరం.పండుగ అంటే అప్పులు చేయడం కాదు.. ఆప్యాయతలను పంచుకోవడం. ఆర్భాటం కాదు.. కుటుంబంతో ఆనందంగా గడపడం.పది రోజుల సంబరాల కోసం పది నెలల పాటు అప్పులు తీర్చే పరిస్థితి రాకుండా జాగ్రత్త పడాలి.పండుగలు సంతోషాలను పంచాలి కానీ అప్పుల భారాన్ని, కుటుంబాల్లో కలహాలను, జీవితాల్లో విషాదాన్ని మిగల్చకూడదు.ఇదే దసరా పండుగ అందించే అసలైన సందేశం.



**తంగేళ్లపల్లి సాంబమూర్తి
హనుమ కొండ(రిపోర్టర్)**

# పెద్దపల్లి వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చుంచు సురేష్



**పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి:**పెద్దపల్లి గురువారం వ్యాన్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా సుంచు సురేష్ ను పెద్దపల్లి పట్టణ వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా యజమానులు అందరూ కలసి ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా అలపాటి అజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా బండి రాజబాబు, కార్యదర్శిగా గంట అరుణ్ కుమార్, క్యాషియర్ జేజుల చంద్రశేఖర్,ముఖ్య సలహాదారులు బూత్కూరీ తిరుపతి, జహీర్, మూర్తి, జమీలుద్దీన్, సదయ్య, ఇర్ఫాన్, చంద్రబాబు, శ్రీనివాస్, బండి రఘు, రమేష్, ఇక్బాల్, తదితరులు ఉన్నారు ఎన్నికల అనంతరం సురేష్ ను వ్యాన్ అసోసియేషన్ ఓనర్స్ ఘనంగా సన్మానించారు.
అనంతరం సురేష్ మాట్లాడుతూ గతంలో చేసిన సేవలను చూసి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వ్యాన్ అసోసియేషన్ యజమానులకు ఎప్పుడు రుణపడి ఉంటాను ఎలాంటి సమస్య పైన అయి నా పోరాడుతూ ఉంటానని సమస్యలపై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వ్యాన్ ఓనర్స్ అందరికీ సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వ్యాన్ అసోసియేషన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ పాల్గొన్నారు.

# కొమురం భీం, పండుగ సాయన్న ఆశయాలను సాధించాలి



**హుజురాబాద్,(జోర్దార్)**హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద కొమురం భీం, పండుగ సాయన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించారు.
బీసీ జేఏసీ గౌరవాధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కుల కోసం నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమురం భీం, అగ్రవర్ణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్న త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.
వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఐక్యంగా రాజ్యాధికారం సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బలహీన వర్గాలు అధికారంలోకి వచ్చినప్పుడే వారి త్యాగాలకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వన్నాల శివాజీ, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్ప కాయల సాగర్, ఆలేటి రవీందర్, మామునూరు ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, ఆడెపు శ్రీనివాస్, పుల్లూరి కృష్ణమూర్తి, మాడుగుల ఓదెలు, రామ్ రాజేష్, తిప్పారపు భువనచందర్, మోలుగు రమేష్, ఇల్లందుల సమ్మయ్య, దాట్ల ప్రభాకర్, ఎండీ బాబా, పోతారం అశోక్, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



**సైదాపూర్,(జోర్దార్)**సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి మాట్లాడుతూ.. దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి పేదల ఆకలి తీర్చిన ప్రజావీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు.అనంతరం ఎస్ఆర్ఎస్పీ ఇందిరమ్మ వరద కాలువ పనులకు రూ.251.951 కోట్లతో అనుమతులు మంజూరు చేయించడంలో చొరవ చూపిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాలాభిషేకం చేశారు.
ఈ పనులతో సైదాపూర్ మండలంలోని రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందే అవకాశం ఉందని చాడ కొండాల్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి



■ ముదిరాజులంతా ఏకమై బీసీ-ఏలో చేర్చేలా పోరాడాలి
■ కొలిపాక సమ్మయ్య

**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరొందిన బహుజన విప్లవకారుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను బుధవారం హుజురాబాద్ అంబేద్కర్ కూడలిలో ముదిరాజ్ సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య మాట్లాడుతూ.. పేదల ఆకలి తీర్చి, బహుజనుల రక్షణ కోసం పోరాడిన యోధుడు పండుగ సాయన్న అని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సమాజమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ము దిరాజ్ సంఘం నాయకులు గుడ్డేల్లుల సమ్మయ్య,పోచయ్య,పిల్లి సమ్మయ్య,గోస్కుల వెంకన్న, గుడ్డేల్లుల సారయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా కొమరం భీమ్ జయంతి



■ ఆదివాసీల ఆత్మగౌరవం కోసం ఆయన పోరాటం చిరస్మరణీయం

**వరంగల్ జోర్దార్ ప్రతినిధి:**యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీమ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎస్సీ, ఎస్టీ సెల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పుల్ల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'జల్, జంగల్, జమీన్' నినాదంతో నిరంకుశ పాలనను ఎదిరించిన వీరుడు కొమరం భీమ్ అని కొనియాడారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్.ఎం. రహమాన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సునీల్, అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, డాక్టర్ డి. బిక్షపతి, డాక్టర్ జూల సత్య, డాక్టర్ శేషు, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ ఆర్. ఆదిరెడ్డి, డాక్టర్ సతీష్, డాక్టర్ సుచరిత, పాల్, శ్రీలత, డాక్టర్ వి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసీసీసీలో దక్షిణాది రాష్ట్రాల పోలీసు సమన్వయ కమిటీ భేటీ




**హైదరాబాద్:** దక్షిణాది రాష్ట్రాల మధ్య పోలీసు సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, అంతర్రాష్ట్ర నేరాల నియంత్రణకు ఉమ్మడి కార్యాచరణ రూపొందించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ పోలీసు సమన్వయ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీసీ)లో నిర్వహిస్తున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.
ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్‌లకు చెందిన డిజిపిలు, ఐజీలు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో, సీబీఐ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, ఎన్ఐఏ, సిఐఎస్ఎఫ్, బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్ సంస్థల అధికారులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు.
ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలీసు శాఖలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలు, పరస్పర సహకారం, సమన్వయంతో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు.
ప్రధాన అంశాలపై చర్చ ఉగ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాల అనంతర పరిస్థితులు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, అంతర్రాష్ట్ర సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు, ఆర్థిక నేరాలు, యువత నిరసనలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలు సమావేశం ఎజెండాలో ఉన్నాయి. అంతర్రాష్ట్ర నేరగాళ్ల ముఠాల కదలికలు, నేరగాళ్ల సమాచార మార్పిడి, నేరాల దర్యాప్తులో ఎదురవుతున్న సమస్యలు, ఆయా రాష్ట్రాల పోలీసు విభాగాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరిచే మార్గాలపై సమీక్షించనున్నారు.
దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరు, సముద్ర తీర ప్రాంతాల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, పోలీసింగ్‌లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వంటి అంశాలపైనా విస్తృతంగా చర్చించనున్నారు. దక్షిణాది రాష్ట్రాలు పరస్పర సహకారంతో పనిచేస్తే సరిహద్దులు దాటి విస్తరిస్తున్న నేరాలను సమర్థంగా అరికట్టవచ్చన్న లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు

# అనుమానాస్పద స్థితిలో బాలుడి మృతి

**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:**
జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండల పరిధిలోని గోనుపాడు గ్రామంలో గురువారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన శివ (15) అనే బాలుడు తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం బాలుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.
అయితే, అతడి మృతికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.
చిన్న వయసులోనే బాలుడు మృతి చెందడంతో గోనుపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాలుడి మృతికి గల అసలు కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# ఫ్రాన్స్‌లో నిరసనలు..

## భారతీయులకు ఇండియన్ ఎంబసీ కీలక సూచన

యూరప్ దేశమైన ఫ్రాన్స్‌లో కొద్ది రోజులుగా తీవ్ర నిరసనలు, ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ (ప్యారిస్)లో ఉన్న భారతీయ రాయబార కార్యాలయం కీలక ప్రకటన చేసింది. ఫ్రాన్స్‌లో ఉంటున్న భారతీయులతోపాటు, ఆ దేశం పర్యటించాలనుకునే వారి క్షేమం కోసం ఈ సూచన చేసింది. భారతీయులు రద్దీగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించింది. అలాగే, వీలైనంత వరకు నిరసనలు, ఆందోళనలకు దూరంగా ఉండాలని ఆదేశించింది.స్థానిక ఫ్రెంచ్ అధికారులు జారీ చేసే సూచనలను తప్పకుండా పాటించాలని కూడా సూచించింది. ఇటీవల ఫ్రాన్స్‌లో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఆదేశాలిస్తున్నట్లు పేర్కొంది. భారతీయులు అప్రమత్తంగా, జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించింది. గతవారం నుంచి ఫ్రాన్స్‌లో నిరసనలు ఆందోళనకర స్థాయిలో జరుగుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల ధ్వంసం, దహనం, పోలీసులపై దాడులు, దోపిడీలు వంటి ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఘటనల్లో అనేక మంది గాయపడ్డారు



RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# సంపాదకీయం

## ఉరిశిక్షలు ప్రజాస్వామికమేనా?



ఆనాడు మహేంద్ర కర్మపై, మావోయిస్టు పార్టీ దాడి చేసి చంపింది అనే కారణంతో.. ఈనాడు మావోయిస్టు పార్టీకి చెందిన ఆదివాసి బిడ్డలకు ఉరిశిక్ష ఖరారు చేసింది ఎన్ఐఎ కోర్టు! 2013 మే 25న చత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా దర్భా లోయ, ఝీరాం ఘాటీ ప్రాంతం వద్ద జరిగిన దాడి కేసులో.. కాంగ్రెస్ పార్టీ పరివర్తన యాత్ర కాన్వాయిపై, మావోయిస్టు పార్టీ గిరిజనులతో కలిసి దాడి చేసింది. ఆ దాడిలో చత్తీస్‌గఢ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహేంద్ర కర్మతో పాటు మొత్తం 27 మంది వరకు మరణించారు! ఆనాటి ఈ దాడి ఘటనకు సంబంధించి, గత నెల 16 సెప్టెంబరు 2026 న ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు, పది మంది మావోయిస్టులకు ఉరిశిక్ష విధించింది! ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, ఈ పరిణామం దేనికి సంకేతం? కగార్ ఆపరేషన్ కంటే ముందు నుండే ఆయుధాలు వీడి ప్రజాస్వామిక పద్ధతుల్లో పనిచేయండి అనీ ప్రభుత్వం మావోయిస్టులకు పిలుపునిచ్చింది!ప్రభుత్వం వేలాదిమంది సైనిక బలగాలను రప్పించి, మావోయిస్టు పార్టీని ఉక్కుపాదంతో అణచివేసింది! శవాల గుట్టలు, రక్తపాతాలు నిత్యకృత్యం అయ్యాయి! వందలాది మంది మావోయిస్టులు అధునాతన ఆయుధాలతో వచ్చి, ప్రభుత్వం ముందు లొంగిపోయారు! ఇప్పుడున్నది మావోయిస్టు రహిత భారతదేశం అని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది! ఈ విధంగా ఇప్పుడు మావోయిస్టు పార్టీ పూర్తిగా లేకుండాపోయింది అని ప్రభుత్వమే ప్రకటించిన నేపథ్యంలో.. ప్రస్తుతం మావోయిస్టులపై మోపబడిన నేరాలు, శిక్షలు వంటి కీలక విషయాల్లో, ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించాల్సి ఉంటుంది అంటే, నూటికి నూరు శాతం ప్రజాస్వామికంగానే, మానవీయంగానే వ్యవహరించాల్సి ఉంటుంది!మావోయిస్టుల నేరాలపై అమలు చేయాలనుకున్న శిక్షల విషయంలో.. ఆ శిక్షల తీవ్రతను తగ్గించే ఒక ప్రజాస్వామిక వాతావరణాన్ని ప్రభుత్వం నెలకొల్పాలి! గతంలోవలె అణచివేత విధానాలను పాటించకూడదు! కానీ ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి? ఆనాడు ఆ నేరాలకు పాల్పడ్డారు అనే కారణంతో.. మావోయిస్టు పార్టీలో పని చేసిన అడవి బిడ్డలకు, ఈరోజు ఉరిశిక్షలు ఖరారు చేశారు! ఈ నిర్ణయం న్యాయమేనా? మానవీయమేనా? ప్రభుత్వం ఆలోచించాలి? ఇంతకూ ఈ దేశంలో ఎవరికి ఉరిశిక్షలు పడాలి? నేరస్థులకా? నేర సంస్కృతికా? రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా, ఆ నేరమయ సంస్కృతిని వ్యవస్థీకృతం చేసీ.. సమాజంలో సామాజిక, ఆర్థిక అసమానతలకు కారణమైన పాలక ప్రభుత్వాలకా? ఎవరికి పడాలి ఈ శిక్షలు? ఆనాడు 'పార్లమెంటరీ వ్యవస్థను కూల్చేస్తాం' అనే నినాదంతో బయలుదేరిన వారు చట్ట ప్రకారం నేడు నేరస్థులైతే..రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన చేస్తున్న వాళ్లు, ప్రజల రక్షణ కోసం ఏర్పడిన చట్టాలను అమలు చేయని వాళ్ళు, ప్రజాస్వామ్యానికి ప్రాణమైన ఎన్నికల వ్యవస్థను భ్రష్టుపట్టించిన వాళ్ళు, అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా భూములు ఆస్తులు కొల్లగొట్టిన వాళ్లు.. ఒక్కమాటలో చెప్పాలంటే రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రజావ్యతిరేక పాలన చేస్తున్న వాళ్లు, నేరస్థులు కారా? తప్పులు చేసిన వాళ్ళు తమ తప్పులు తెలుసుకుని, సరిదిద్దుకునే విధంగా.. సంస్కరణ వాద స్పృహతో శిక్షల విధానం ఉండాలే తప్పా.. తప్పులు చేసిన వాళ్లకు ఇక జీవితమే ఉండకూడదు, శిక్ష పేరుతో వాళ్ళని చంపేయాలి.. అని ప్రభుత్వమే భావిస్తే, అది ప్రజాస్వామిక ప్రభుత్వం అవుతుందా? వ్యక్తి ఆలోచన కంటే ప్రభుత్వం ఆలోచన.. గొప్పగా మానవీయంగా ఉండాలి కదా!ఒక వ్యక్తి హత్య చేసి నేరస్థుడు అయినప్పుడు, ప్రభుత్వం కూడా శిక్ష పేరుతో వ్యక్తిని హత్య చేస్తే, అది నేరం కాకుండా పోతుందా? అందుకే నేరాలు, శిక్షలు వంటి విషయంలో, ప్రభుత్వ పాలన ప్రజలను సంస్కరించే విధంగా ఉండాలి తప్పా.. ప్రభుత్వమే హంతకుడుగా మారి, ప్రజలను హత్య చేసే విధంగా, పాలన విధానాలు ఉండకూడదు! రాజ్యాంగం ఇచ్చిన జీవించే హక్కును కాలరాయకూడదు! సాయుధ పోరాటం వల్ల తరతరాలుగా ఉద్యమ ప్రజలు సర్వము కోల్పోయారు! ఇక భవిష్యత్తులో కూడా, అది ఈ దేశంలో సఫలం కాదని చరిత్ర చెబుతుంది! కాబట్టి మావోయిస్టు పార్టీ నాయకులు, చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామిక పార్టీని నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది! అదే సమయంలో మావోయిస్టు పార్టీ పేరును, దాని అనుబంధ సంఘాల పేర్లను అన్నిటిని తొలగించాలి! మళ్లీ కొత్తగా ప్రతిదీ ప్రజాస్వామిక పద్ధతిలో నిర్మాణం కావాలి! ఉద్యమాల్లో మార్క్సిస్టు సిద్ధాంతమే గైడ్‌లైన్‌గా ఉండాలి తప్పా, మరొక పేరుతో కాదు!అందుకే ఇలాంటి చర్చనీయాంశాలను చర్చించాలంటే, దేవ్ జీ బృందం చేయాల్సిన పని.. మాజీ మావోయిస్టులందరినీ సమావేశపరచడానికి బహిరంగ పిలుపు ఇవ్వాలి! రెండు మూడు రోజుల పాటు కొనసాగేలా ఈ సమావేశం ఉండాలి. ఎంతో మహోజ్వలంగా సాగిన విప్లవోద్యమం, పూర్తిగా అంతరించిపోవడానికి.. పార్టీ వైపు నుంచి, నాయకత్వం వైపు నుంచి, ఉద్యమ శ్రేణుల వైపు నుంచి జరిగిన తప్పిదాలను వైఫల్యాలను సమీక్షించుకునే విధంగా సమావేశం జరగాలి! ప్రస్తుత పరిస్థితుల్లో పూర్తిగా రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయడానికి, ఎలాంటి విధానాలు ఏర్పరుచుకోవాలి అన్న అంశాలపై, ప్రతి వ్యక్తి ఐదు నుంచి పది నిమిషాల పాటు తన అనుభవాలను చెప్పే విధంగా సమావేశం ఉండాలి! ఆ విధంగా అందరి సమష్టి ఆలోచనలను పరిగణలోకి తీసుకొని, రాజ్యాంగ విధానాలకు లోబడే ఒక ప్రజాస్వామిక పార్టీని ఏర్పాటు చేయాలి!అప్పు డే అది ప్రజల్లో విస్తృతంగా పనిచేసి, ప్రజల ఆమోదం పొందగలుగుతుంది. ఉద్యమ లక్ష్యాన్ని సాధించగలుగుతుంది! ఈ విధంగా సామాజిక బుద్ధిజీవుల నుండి, ఉద్యమ శ్రేయోభిలాషుల నుండి తీసుకున్న ఈ సూచనలను, దేవ్ జీ బృందం లేదా మొత్తం కేంద్ర మాజీ నాయకత్వం పరిశీలించి, సాధ్యమైనంత తొందరగా భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ప్రారంభిస్తారని, ఉద్యమ ప్రజలు ఆశాభావంతో ఎదురు చూస్తున్నారు! విప్లవ సహచరుల ఉరిశిక్ష రద్దు కోసం ఉద్యమాలు చేసి విఫలమైన సరే, ప్రజలు అర్థం చేసుకుంటారు. కానీ ఏమీ చేయకుండా, అధినాయకత్వం ఈ విధంగా మౌనంగా ఉంటే ప్రజలు సహించరు! రేపొద్దున ఆ పదిమంది మావోయిస్టులకు ఒక వేళ ఉరిశిక్ష అమలు అయితే.. అప్పుడు ఈ దేవ్ జీ బృందం మొత్తం కేంద్ర మాజీ నాయకత్వం, ఉద్యమ ప్రజల నుండి తీవ్రమైన నిరసన ఎదుర్కోవాల్సి వస్తుంది! అప్పుడు చరిత్రలో వీళ్ళు ప్రజా వంచకులుగా మిగిలిపోక తప్పదు! కాబట్టి నమ్ముకున్న ప్రజల జీవన వికాసం కోసం, మాజీలంతా ఐక్యమవ్వాలి! ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజా పోరాటాలు నిర్వహించాలి!

# తెలంగాణ విశ్వవిద్యాలయంలో అరకొరగా పోస్టుల భర్తీ ఏమిటి

## ప్రభుత్వ నిర్లక్ష్యంపై విద్యార్థుల ఆగ్రహం

(హైదరాబాద్ జోర్దార్ విద్యా విభాగం)
రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో బోధనా సిబ్బంది కొరత తీవ్ర రూపం దాల్చింది. ఖాళీలు భారీగా ఉన్నా ప్రభుత్వం పాక్షిక భర్తీకే మొగ్గుచూపడం ఉన్నత విద్యా వ్యవస్థ నాణ్యతను, విశ్వసనీయతను దెబ్బతీస్తోంది.

**1. మొత్తం ఖాళీల్లో కేవలం పాతిక శాతం మాత్రమే భర్తీ:**
రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో సహాయ ఆచార్యుల భర్తీపై ప్రకటనలు వెలువడనున్నాయని ప్రభుత్వం సంకేతాలు ఇస్తోంది. అయితే ప్రస్తుతం భర్తీ చేసేవి కేవలం 429 మాత్రమే. ఈ 12 విశ్వవిద్యాలయాల్లో దాదాపు 1601కు పైగా సహాయ ఆచార్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే కేవలం 25 శాతం పోస్టులను మాత్రమే భర్తీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2125 బోధనా పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

**2. ఉన్నది 26 శాతం మంది మాత్రమే – 74 శాతం ఖాళీ:**
రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 74 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉస్మానియాతో పాటు 11 విశ్వవిద్యాలయాల్లో 2878 పోస్టులుంటే – ఆచార్యులు, సహ ఆచార్యులు, సహాయ ఆచార్యులు – ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే క్రమబద్ధ బోధనా సిబ్బంది పనిచేస్తున్నారు. ఉస్మానియాలో 1267 పోస్టులుంటే పనిచేస్తున్నది 331 మంది మాత్రమే.

**3. ఆచార్యుడు లేకుండానే విభాగాలు:**
ఉస్మానియాలో 12-13 విభాగాల్లో పాఠాలు చెప్పేందుకు ఆచార్యులు లేరు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏకంగా 10 విభాగాలకు ఆచార్యులు లేరు. పాలమూరు, బాసర సాంకేతిక విశ్వవిద్యాలయాల్లో 86 శాతం బోధనా పోస్టులు ఖాళీగా ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. పదవీ విరమణ వయస్సును 60 నుండి 65 సంవత్సరాలకు పెంచి కాలయాపన చేస్తున్నారు తప్ప కొత్త నియామకాలపై దృష్టి లేదు.

**4. పూర్తి స్థాయి భర్తీకి మోకాలడ్డుతున్న 40 శాతం కోత ఉత్తర్వు:**
ప్రభుత్వం ఇటీవల కేవలం 40 శాతం ఖాళీల భర్తీకి మాత్రమే అనుమతి ఇచ్చింది. నిజానికి అమలులో 429 అంటే 25 శాతం కూడా లేదు. విశ్వవిద్యాలయాలను అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో తీర్చిదిద్దుతామని చెబుతున్న ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో ఒక్క పోస్టును కూడా భర్తీ చేయలేదు. ఈ కోత ఉత్తర్వు ప్రభుత్వ కుట్రగా, నాణ్యతకు తూట్లు పొడిచే చర్యగా విద్యావేత్తలు భావిస్తున్నారు.పక్క రాష్ట్రం 1523 పోస్టుల భర్తీకి ప్రకటన జారీ చేసింది. అందులో 1020 సహాయ ఆచార్యుల పోస్టులు, 104 సాంకేతిక విశ్వవిద్యాలయ అధ్యాపక పోస్టులు, 279 వెనుకబడిన వర్గాల బకాయి పోస్టులు ఉన్నాయి.

**5. నాణ్యతకు తీవ్ర విఘాతం:**
పూర్తి స్థాయి భర్తీ చేయకుండా పాక్షికంగా భర్తీ చేయడం వల్ల







బోధనా ప్రమాణాలు దిగజారుతున్నాయి. ఒప్పంద, గంటల ప్రాతిపదిక సిబ్బందితో తరగతులు నడుస్తున్నాయి. పరిశోధనలు, ప్రాజెక్టులు, జాతీయ ప్రమాణాల మదింపులు అన్నీ దెబ్బతింటున్నాయి.

**డిమాండ్:**
రాష్ట్రంలోని 2125 ఖాళీ బోధనా పోస్టులను పూర్తి స్థాయిలో వెంటనే భర్తీ చేయాలి. 40 శాతం పరిమితిని ఎత్తివేసి 100 శాతం ఖాళీలకు ప్రకటన ఇవ్వాలి. లేకుంటే రాష్ట్ర ఉన్నత విద్యా వ్యవస్థ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# ఫ్రాన్స్ ఎందుకు తగలబడుతోంది?

### ఆందోళనల వెనుక కమ్యూనిస్టుల కుట్ర ఉందా? ఆర్థిక సంక్షోభమే అసలు కారణమా!

### పొదుపు చర్యల పేరుతో సంక్షేమంపై కోతలు.. వీధుల్లోకి విద్యార్థులు, కార్మికులు

### ఐరోపాను కమ్ముకుంటున్న ఆర్థిక మాంద్యం భయాలు.. ప్రజా అసంతృప్తిని రాజకీయంగా మలుచుకుంటున్న మితవాద శక్తులు



ఫ్రాన్సులో విద్యార్థులు, కార్మికుల ఆందోళనలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, పొదుపు చర్యలు, ప్రజా సంక్షేమానికి సంబంధించిన నిర్ణయాలపై నిరసనలు వ్యక్తమవుతుండగా, వాటి వెనుక కమ్యూనిస్టులు, సోషలిస్టుల కుట్ర ఉందంటూ మరోవైపు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆందోళనలను కేవలం రాజకీయ కుట్రగా చూడాలా? లేక ప్రజల ఆర్థిక ఇబ్బందులు, తగ్గుతున్న కొనుగోలు శక్తి, పెరుగుతున్న జీవన వ్యయం వంటి మౌలిక సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలా? అనే ప్రశ్న ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది.ఒకవైపు అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సమావేశాల్లో ప్రభుత్వ వ్యయాన్ని నియంత్రించడం, ఆర్థిక క్రమశిక్షణను పాటించడం వంటి అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు ప్రభుత్వాలు అమలు చేస్తున్న పొదుపు చర్యలు తమ జీవితాలపై ప్రభావం చూపుతున్నాయంటూ వివిధ దేశాల్లో ప్రజలు నిరసనలకు దిగుతున్నారు. ఈ రెండు పరిణామాల మధ్య ఉన్న సంబంధాన్ని పరిశీలిస్తే, ప్రస్తుత ఆందోళనలకు కేవలం రాజకీయ కోణమే కాకుండా ఆర్థిక, సామాజిక నేపథ్యం కూడా ఉందని స్పష్టమవుతుంది. **ఆందోళనలకు కమ్యూనిస్టులే కారణమా?** ఫ్రాన్సులో జరుగుతున్న విద్యార్థి ఉద్యమం వెనుక కమ్యూనిస్టులు, సోషలిస్టుల హస్తం ఉందంటూ కొన్ని రాజకీయ శక్తులు ఆరోపిస్తున్నాయి. అమెరికాకు చెందిన ఫాక్స్ న్యూస్ కూడా ఉద్యమంలో పాల్గొన్న వివిధ సంస్థల సంబంధాలను ప్రస్తావిస్తూ కథనాలను ప్రసారం చేసినట్లు నవతెలంగాణ సంపాదకీయంలో పేర్కొన్నారు. విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలు, వామపక్ష రాజకీయ సంస్థలు ఉద్యమానికి మద్దతు ఇవ్వడాన్ని ఈ ప్రచారంలో ప్రధానంగా చూపించారు.అయితే ఏదైనా ఉద్యమానికి రాజకీయ పార్టీలు లేదా సామాజిక సంస్థలు మద్దతు ఇవ్వడం ఒక్కటే దాని వెనుక కుట్ర ఉందని నిరూపించదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వివిధ సంఘాలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం, ప్రజల సమస్యలపై నిరసనలకు మద్దతు ఇవ్వడం సహజమైన పరిణామం. అదే సమయంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటే వాటిపై స్వతంత్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. కానీ నిరసనల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఒకే రాజకీయ ముద్రతో చూడడం వల్ల అసలు సమస్యలు మరుగునపడే ప్రమాదం ఉంది. **పొదుపు చర్యల ప్రభావం ప్రజలపై ఎంత?** ప్రభుత్వాలు తమ బడ్జెట్ లోటును తగ్గించుకోవడానికి, అప్పులను నియంత్రించడానికి ఖర్చులను తగ్గించే చర్యలు చేపడుతుంటాయి. అయితే ఈ చర్యల్లో భాగంగా విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత వంటి రంగాలపై వ్యయం తగ్గితే దాని ప్రభావం నేరుగా సాధారణ ప్రజలపై పడుతుంది. ముఖ్యంగా తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు ప్రభుత్వ సేవలపై ఎక్కువగా ఆధారపడుతుంటాయి. అందువల్ల సంక్షేమ వ్యయాన్ని తగ్గించే నిర్ణయాలు వారి జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.ఫ్రాన్సులో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి, తరగతి గదుల్లో విద్యార్థుల రద్దీ, ఉపాధ్యాయుల కొరత వంటి అంశాలను కూడా సంపాదకీయంలో ప్రస్తావించారు. పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం, తగిన సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించడం వంటి డిమాండ్లు ప్రజా సేవల నాణ్యతకు సంబంధించినవే. ఇటువంటి సమస్యలపై విద్యార్థులు, కార్మికులు, ఇతర సామాజిక వర్గాలు ఆందోళనలకు దిగితే వాటి వెనుక ఉన్న కారణాలను పరిశీలించడం ప్రభుత్వ బాధ్యత.ప్రభుత్వ అప్పులు పెరగడం ఒక సమస్య అయితే, వాటిని తగ్గించే పేరుతో ప్రజలకు అవసరమైన సేవలను బలహీనపరచడం మరో సమస్య.

# ప్రియాంక కుమారుడి ఆర్ట్ షోలో వివాదం- ఢిల్లీ నిరసనల ఫొటోలు తొలగించాలని ఒత్తిడి



**న్యూ ఢిల్లీ :** దేశ రాజధాని దిల్లీలో ఓ ఆర్ట్ ఎగ్జిబిషన్ చుట్టూ వివాదం మొదలైంది. కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా కుమారుడు రైహాన్ వాద్రా ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనలోని కొన్ని చిత్రాలను తొలగించాలంటూ నిర్వాహకులు కోరినట్లు ఆయన ఆరోపించారు. ముఖ్యంగా విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ఫొటోలపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. భారత జాతీయ జెండాకు సంబంధించిన రెండు ఫొటోలను కూడా తొలగించాలని చెప్పినట్లు తెలిపారు. అయితే, జాతీయ జెండా చిత్రాన్ని తొలగించేందుకు తాను అంగీకరించలేదని స్పష్టం చేశారు.రైహాన్ వాద్రా ఇన్‌స్టాగ్రామ్?లో ఆ విషయాన్ని వెల్లడించారు. 'నో ఐడియా ఈజ్ ఫైనల్' పేరుతో ఆయన ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ బుధవారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, ప్రదర్శన ప్రారంభానికి ఐదు గంటల ముందు బికనీర్ హౌస్ నిర్వాహకులు తన వద్దకు వచ్చి, ప్రదర్శనలో ఉన్న చాలా వరకు కళాకృతులను తొలగించాలని ఒత్తిడి చేసినట్లు రైహాన్ ఆరోపించారు. ఆ చిత్రాల్లో ఢిల్లీలో యువత చేపట్టిన నిరసనలకు సంబంధించిన ఫొటోలు ఉన్నాయని తెలిపారు. వాటిలోని అంశాలు అభ్యంతరకరంగా ఉన్నాయని నిర్వాహకులు చెప్పినట్లు పేర్కొన్నారు.తన ప్రదర్శనలోని ఫొటోలను తొలగించాలన్న నిర్ణయాన్ని రైహాన్ వ్యతిరేకించారు. ముఖ్యంగా భారత జాతీయ జెండాకు సంబంధించిన రెండు చిత్రాలను తొలగించాలన్న సూచనను అంగీకరించలేదు. భారత జెండా ఫొటోను ప్రదర్శన నుంచి తొలగించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న చిత్రాలతోనే ఎగ్జిబిషన్ కొనసాగిస్తామని చెప్పారు. అవసరమైతే మరో ప్రదేశాన్ని ఎంపిక చేసుకుని, నిరసనలకు సంబంధించిన పూర్తి ఫొటోలను అక్కడ ప్రదర్శిస్తానని వెల్లడించారు.

రెచ్చగొట్టే అంశాలే లేవు: పవన్ ఖేరా

ఈ వ్యవహారంపై కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరా తీవ్రంగా స్పందించారు. బికనీర్ హౌస్‌లో జరిగిన పరిణామాలను ఆయన తప్పుబట్టారు. రైహాన్ వాద్రా ప్రదర్శనలో దాదాపు సగం చిత్రాలను తొలగించినట్లు ఆరోపించారు. మొత్తం 74 కళాకృతులను రాజకీయ అంశాలకు సంబంధించినవిగా పేర్కొంటూ తొలగించినట్లు తన సోషల్ మీడియా పోస్టులో తెలిపారు. ఆ ఫొటోలు నిరసనలను మాత్రమే చూపిస్తున్నాయని, వాటిలో అవమానకరమైన లేదా రెచ్చగొట్టే అంశాలు లేవని పేర్కొన్నారు. నిరసనలకు సంబంధించిన ఫొటోలను ప్రదర్శించడం తప్పెలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఒక ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో రాజకీయ అంశాలు ఉన్నాయనే కారణంతో వాటిని తొలగించడం సరైన చర్య కాదని అభిప్రాయపడ్డారు. కళాకృతులపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం వెనుక అసలు కారణమేంటని నిలదీశారు. జాతీయ జెండా ఫొటోను కూడా తొలగించాల్సిన పరిస్థితి రావడంపై ఆయన విమర్శలు చేశారు.తొలగించినంత మాత్రాన వాటిలోని వాస్తవాలను దాచలేరని పేర్కొంది. 'చిత్రాన్ని సెన్సార్ చేయగలరు. కానీ నిజాన్ని కాదు' అనే సందేశంతో సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఈ వ్యవహారం అధికారుల్లో భయాన్ని చూపిస్తోందంటూ విమర్శించింది.

# ఢిల్లీలో నిరసనలు..వ్యాపార నష్టాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనలు, నిరసనల కారణంగా వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఢిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. సీజేపీ తలపెట్టిన నిరసనల నేపథ్యంలో సెంట్రల్ పార్క్‌ను మూసివేయాలని న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ ఆదేశాలు జారీ చేయడం, దీనివల్ల భారీగా వ్యాపార నష్టాలు వస్తాయని ఢిల్లీ ఐరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ కోర్టును ఆశ్రయించింది.ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. వ్యాపారాలకు ఎటువంటి అక్రమ అంతరాయం కలిగినా కోర్టు జోక్యం చేసుకుంటుందని స్పష్టం చేసింది. అయితే, ఈ తరుణంలో తక్షణ ఉత్తర్వులు జరపడానికి నిరాకరించిన కోర్టు, తదుపరి విచారణను అక్టోబర్ చివరి వారానికి వాయిదా వేసింది. పండుగ, పెళ్లిళ్ల సీజన్ కావడంతో వ్యాపారాలు మూతపడితే చిన్న వ్యాపారులు, చిరు వ్యాపారులు, హమాలీల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. కన్నాట్ ప్లేస్ మార్కెట్‌లో ఒక్క రోజు నిరసనల వల్ల సుమారు రూ. 200 కోట్ల వ్యాపారం దెబ్బతింటుందని, అక్టోబర్ 10 నుంచి ఇప్పటివరకు వర్తకులు రూ. 2,000 కోట్ల నష్టాన్ని చవిచూశారని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వర్తకులు ప్రధానంగా మూడు డిమాండ్లను కోర్టు ముందుంచారు:మరోవైపు, వ్యాపారుల ఆందోళనలపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే స్పందిస్తూ.. శాంతియుత నిరసనల సేవలు నిలిపివేసి, రవాణాను నియంత్రించి నగరాన్ని యుద్ధభూమిలా మార్చడం వల్లే నష్టాలు వస్తున్నాయని ఎక్స్ వేదికగా విమర్శించారు.

# పాకిస్థాన్‌కు మద్దతుగా నిలబడదాం.. బీజేపీ నేత వ్యాఖ్యలు వైరల్..



**జైపూర్:** రాజస్థాన్ బీజేపీ అధ్యక్షుడు, రాజ్య సభ సభ్యుడు మదన్ రాథోడ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వివాదానికి దారితీశాయి. అమె రికా, పాకిస్థాన్ మధ్య యుద్ధం జరిగితే పాక్‌కు భారత్ మద్దతుగా నిలుస్తుందని ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించాయి. అయితే, తన వ్యాఖ్యలను వక్రీకరించారని, అవి భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ సందర్భంలో చేసినవని మదన్ రాథోడ్ వివరణ ఇచ్చారు.అక్టోబర్ 15న జైపూర్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదన్ రాథోడ్ ప్రసంగిస్తూ పొరుగు దేశాలతో భారత్ వ్యవహరించే తీరుపై మాట్లాడారు. 'భారతదేశం విషయానికి వస్తే.. ఈ రోజు అమెరికా, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం చెలరేగితే పాక్ మన పొరుగు దేశం కాబట్టి మనం దానికి అండగా నిలబడతాం. కానీ మనలో మనకే సమస్య వచ్చినప్పుడు, మనం భారతదేశానికి అండగా నిలబడతాం కదా? ఈ విషయాన్ని మనమందరం అర్థం చేసుకోవాలి' అని అన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి.

# ఇన్‌స్టాగ్రామ్‌లోకి సోనియా గాంధీ- తొలి పోస్ట్‌తో ఆత్మకథ ఫస్ట్ లుక్ రిలీజ్



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రముఖ సామాజిక మాధ్యమం ఇన్‌స్టాగ్రామ్‌లో అధికా రికంగా అడుగు పెట్టారు. వచ్చే నెల విడుదల కానున్న తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం ఫస్ట్‌లుక్‌ను సోనియా గాంధీ తొలి పోస్టుగా పెట్టారు. పుస్తకం తొలి ప్రతులను అందుకుంటున్న దృశ్యాలతో కూడిన వీడియోను ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. ప్రేమ, విధి నిర్వహణ, నష్టాలు, తనకు తగిన స్థానాన్ని కనుగొనే అన్వేషణ వంటి అంశాలు ఇందులో ఉంటాయని వివరించారు. పుస్తకం తొలి ప్రతులను అందుకున్న సందర్భంగా కుమార్తె ప్రియాంక గాంధీ వాద్రాతో కలిసి స్వీట్లు పంచుకున్ననిపించాయి. తన జీవితంలోని వ్యక్తిగత అను భవాలను పాఠకులతో పంచుకునేందుకు ఎదు రుచూస్తున్నట్లు సోనియా తెలిపారు.సోనియా గాంధీ ఆత్మకథ భారత ప్రచురణ హక్కులను హార్పర్‌కాలిన్స్ ఇండియా దక్కించుకుంది. నవంబర్ 10న దేశీయ మార్కెట్‌లో ఈ పుస్తకాన్ని విడుదల చేయనున్నట్లు గత నెలలో ప్రకటించింది. ఈ పుస్తకం ప్రచురణ వ్యవ హారం గతంలో వివాదానికి దారితీసింది. తొలుత ఆత్మకథను ప్రచురించేందుకు ముం దుకొచ్చిన పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా, చివరకు ఆ బాధ్యత నుంచి తప్పుకుంది. మాన్యుస్క్రిప్ట్‌లో సంపాదకీయ మార్పుల విషయంలో ప్రచురణ సంస్థకు, రచయిత ప్రతినిధులకు మధ్య విభేదాలు తలెత్తినట్లు వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు కొందరు ప్రభుత్వ ఒత్తిడి, భావప్రకటనా స్వేచ్ఛ అంశాలను లేవనెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్), మోదీ ప్రభుత్వ హయా ంలో చైనా భారత భూభాగాన్ని ఆక్రమించిందనే అంశాలకు సంబంధించిన కొన్ని భాగాలను తొలగించేందుకు పెంగ్విన్‌పై ఒత్తిడి వచ్చిందని కొందరు ఆరోపించారు.అయితే, ఈ ఆరోపణ లను పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ధ్రువీకరించలేదు. పుస్తకాన్ని ప్రచురించేందుకు తాము ఎంతో ఆసక్తి చూపామని, దాన్ని సాధించడం కోసం గణనీయమైన ప్రయత్నాలు చేశామని సంస్థ పీటీఐకి తెలిపింది. అయినప్పటికీ, ఓ నిర్దిష్ట అంశంపై ప్రతిష్ఠంభన ఏర్పడటంతో ప్రచురణ నుంచి తప్పుకోవాల్సి వచ్చిందని వివరించింది. ఈ నిర్ణయం వెనక ఎలాంటి బయటి ఒత్తిడి లేదని స్పష్టం చేసింది. అయితే, రచయితతో కుదుర్చుకున్న ఒప్పందం, గోప్యతా నిబంధనల కారణంగా విభేదాలకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించలేమని పేర్కొంది. అనంతరం హార్పర్‌కాలిన్స్ ఇండియా పుస్తక ప్రచురణ బాధ్యతలు చేపట్టడంతో అనిశ్చితికి తెరపడింది.ఇటలీలో బాల్యం నుంచి భారత రాజకీయాల వరకుసోనియా గాంధీ ఆత్మకథ ఆమె బాల్యంతో ప్రారంభమవుతుంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతర కాలంలో ఇటలీలోని వెనెటో ప్రాంతంలో గడిపిన రోజులను ఇందులో వివరించారు. అనంతరం విద్యాభ్యాసం కోసం కేంబ్రిడ్జ్‌కు వెళ్లిన ఆమె.. 1965లో అక్కడే రాజీవ్ గాంధీని కలిశారు. రాజీవ్ గాంధీ భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మనవడు. ఆ పరిచయం వివాహ బంధంగా మారిన తర్వాత భారతదేశంలో కొత్త జీవితాన్ని ప్రారంభించిన అనుభవాలను కూడా పుస్తకంలో ప్రస్తావించారు.

# 2030 నాటికీ కాంగ్రెస్ గెలవలేదు- కేజ్రీవాల్‌కు పంజాబ్‌లో పతనం తప్పదు



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గురువారం తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతి కూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికి కూడా ఎన్నికల్లో విజయం సాధించదని పేర్కొన్నారు. చొరబాటుదారులను కాపాడటానికే ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీపై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు. వచ్చే ఏడాది పంజాబ్‌లో జరిగే ఎన్నికల్లో ఆప్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. పంజాబ్ నుంచి ఆప్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తారని హెచ్చరించారు. యమునా నదిని శుభ్రపరిచేందుకు చేపట్టిన రూ. 8,941 కోట్ల ప్రాజెక్టులను అమిత్ షా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు."దశాబ్దాలుగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు. ఈ ధోరణి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి రాకముందు నుంచే జరుగుతోంది. కానీ, మీరు(ప్రతిపక్షాలు) అనుసరిస్తున్న ఈ ప్రతికూల రాజకీయాలను చూస్తుంటే, 2030 నాటికి కూడా ఎన్నికల్లో గెలవలేరు. అంతేకాదు, కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే గెలుస్తుందో అక్కడ ఎన్నికల సంఘం బాగా పనిచేస్తుందని, ఎక్కడ ఓడిపోతే అక్కడ ఈసీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అసలు విషయం ఏమిటంటే, నిరసనలు, ఆందోళనలు చేయడం వల్ల సాధించేదేమీ లేదు. ఇక యమునా నది విషయానికొస్తే, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ పాలకులు మురుగునీటిని వదిలేయడంతోనే యమునా నది కలుషితంగా మారింది. కానీ, బీజేపీ ప్రభుత్వం మాత్రం మురుగునీటి విడుదలను తగ్గించగలిగింది. యమునా నదికి పునరుజ్జీవం కల్పించిన తర్వాతే 2029 సార్వత్రిక ఎన్నికల కోసం ప్రజల మద్దతు కోరతాం."దిల్లీలో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించడానికి గత ప్రభుత్వం ఏమీ చేయలేదని, కేవలం ఆందోళనలు, నిరసనల ద్వారానే రాజకీయాలు చేసిందని షా విమర్శించారు. కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం భారీ ప్రక్షాళన చేపట్టామని అన్నారు. రాజధానిలో పేరుకుపోయిన చెత్త డంపింగ్ ప్రదేశాలను ఖాళీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని షా గుర్తు చేశారు. "దిల్లీలో మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి నెలలోనే మోదీ ఒక కీలక సమావేశాన్ని నిర్వహించారు. యమునా నది శుద్ధికి సంబంధించిన తన దార్శనికతను ఆయన దిల్లీ ప్రభుత్వానికి, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సమర్పించారు. ఇంత తక్కువ వ్యవధిలోనే, ఈ లక్ష్య సాధన దిశగా మనం ఇప్పటికే 40 శాతానికి పైగా ప్రయాణాన్ని పూర్తి చేశాం. మురుగునీటి శుద్ధి, తాగునీటికి సంబంధించిన వివిధ కార్యక్రమాలను కూడా కలిగి ఉన్న రూ.9,000 కోట్లకు పైగా విలువైన ఈ ప్రాజెక్టులు, ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఇతర అధికారుల కృషి ఫలితంగా ఈ రోజు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కొత్తగా ప్రారంభించిన కార్యక్రమాలు నది సమగ్ర పునరుజ్జీవనానికి వెన్నెముకగా నిలుస్తాయి. అలాగే నగర తాగునీటి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాయి" అని షా నొక్కి చెప్పారు.అంతకుముందు, నక్సలిజాన్ని రూపుమాపినట్లే దేశం నుంచి మాదకద్రవ్యాల మహమ్మారిని కూడా తరిమేస్తామని అమిత్‌షా స్పష్టం చేశారు. 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెప్పారు. అన్ని రాష్ట్రాల పోలీసులు కలసికట్టుగా, రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు.

# పంజాబ్ సీఎం భగవంత్‌మాన్‌కు రూ. 50వేల జరిమానా!



**న్యూఢిల్లీ:** పంజాబ్ ముఖ్యమంత్రి, భగవంత్‌మాన్‌కు ఢిల్లీ విమానాశ్రయంలో ఊహించని షాక్ తగిలింది. ఫ్రాన్స్ పర్యటన ముగించుకుని ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనను కస్టమ్స్ అధికారులు దాదాపు మూడు గంటల పాటు నిలిపివేసి, జరిమానా విధించారని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సీఎం భగవంత్ మాన్ తన లగేజీలోని కొన్ని లగ్జరీ వస్తువులను డిక్లేర్ చేయడంలో విఫలమయ్యారన్న కారణంతో అధికారులు కస్టమ్స్ సుంకం విధించినట్లు వెల్లడించాయి. పంజాబ్ వ్యవసాయ, ఆహార శుద్ధి ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రమోట్ చేసేందుకు భగవంత్‌మాన్ తన సిబ్బందితో కలిసి ఫ్రాన్స్ వెళ్లొచ్చారు. అయితే, ఢిల్లీ ఎయిర్‌పోర్టులో గ్రీన్ ఛానెల్ గుండా బయటకు వస్తున్న సమయంలో భగవంత్‌మాన్‌ను ఆపిన అధికారులు ఆయన సామగ్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిక్లేర్ చేయని కొన్ని లగ్జరీ వస్తువులు కనిపించడంతోనే కస్టమ్స్ డ్యూటీ కింద జరిమానా విధించినట్లు తెలుస్తోంది. మరోవైపు, సీఎంపై కస్టమ్స్ చర్యలను ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండించింది. మాన్ ఫ్రాన్స్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించిందని, ఈ నేపథ్యంలోనే పర్యటన జరిగిందని ఆప్ నేత సౌరబ్ భరద్వాజ్ తెలిపారు. కక్ష్యసాధింపు చర్యల్లో భాగంగానే కేంద్రం ముఖ్యమంత్రిని విమానాశ్రయంలో నిర్బంధించిందని, ఇది పంజాబీలకు జరిగిన అవమానమని మండిపడ్డారు. కేంద్రం ఒత్తిడి మేరకే అధికారులు ఈ విధంగా ప్రవర్తించారని విమర్శించారు.

# అసెంబ్లీని బాంబుతో పేల్చేసినట్లు ఏఐ వీడియో.. బీహార్ వ్యక్తి అరెస్ట్

**బెంగళూరు:** అసెంబ్లీని బాంబుతో పేల్చేసినట్లుగా బీహార్‌కు చెందిన ఒక వ్యక్తి ఏఐ వీడియో సృష్టించాడు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో అతడు పోస్ట్ చేయడంతో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసులు స్పందించారు. ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. (దీఅష్ట్రుతీ మీఖఅ ఞాతీతీవర్‌వఃు) కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. బీహార్‌కు చెందిన 25 ఏళ్ల హజ్రత్ అలీ గత కొన్ని నెలలుగా బెంగళూరులో రోజువారీ వేతనంతో పైప్ ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. అక్టోబర్ 20న ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఏఐ వీడియోను అతడు పోస్ట్ చేశాడు. కర్ణాటక శాసనసభ కొలువుదీరే అత్యంత భద్రత కలిగిన బెంగళూరులోని విధానసౌధను బాంబుతో పేల్చివేస్తున్నట్లుగా ఏఐ వీడియోను అతడు సృష్టించాడు. అంతేకాకుండా ఆ భవనాన్ని తానే పేల్చివేసినట్లు ఆ వీడియోలో అతడు పేర్కొన్నాడు.కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పలువురు నెటిజన్లు బెంగళూరు పోలీసులకు ట్యాగ్ చేశారు. ఆ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను పోలీసులు డీయాక్టివేట్ చేశారు. బీహార్‌కు చెందిన వలస కార్మికుడైన హజ్రత్ అలీని నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు. అతడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితుడి ఉద్దేశాన్ని తెలుసుకునేందుకు పోలీసులు అతడిని విచారిస్తున్నారు. భయపెట్టే లేదా తప్పుదోవ పట్టించే కంటెంట్‌ను సృష్టించి, ప్రచారం చేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను దుర్వినియోగం చేయవద్దని పోలీసులు హెచ్చరించారు.

# దావూద్ ఇబ్రహీం పాక్‌లోనే ఉన్నాడు- అక్కడే బిన్ లాడెన్‌ను హతమార్చారు: ఐరాస వేదికగా భారత్



**న్యూ ఢిల్లీ :** ఐక్యరాజ్యసమితి రూపొందించిన కౌంటర్- టెర్రరిజం నివేదికలో తమ దేశంపై పక్షపాతం చూపినందుకు ఐరాస ప్రతినిధిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాగే ఐరాస ఉన్నత ప్రమాణాలతో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చింది. అండర్ వరల్డ్ డాన్, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ దావూద్ ఇబ్రహీం పాకిస్థాన్‌లోనే ఉన్నాడని స్పష్టం చేసింది. ఐరాస ప్రతినిధి బెన్ సాల్ తన నివేదికలో దావూద్ ఇబ్రహీంను భారతదేశ కేంద్రంగా పనిచేస్తున్న 'డీ-కంపెనీ' నేర ముఠా నాయకుడిగా అభివర్ణించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఐరాసలో భారత దౌత్యవేత్త రఘూ పూరీ వ్యాఖ్యానించారు.'ఆ నివేదికలో స్పష్టమైన తప్పులు ఉన్నాయి'"ఐరాస ప్రతినిధి ఎటువంటి జవాబుదారీతనం లేకుండా, వాస్తవ విరుద్ధమైన తప్పుడు సమాచారంతో నివేదికలను విడుదల చేయడంపై మేము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. ఇప్పటికే చట్టబద్ధత పరంగా సవాళ్లను ఎదుర్కొంటున్న ఐరాసకు ఇది ఎంతైనా దురదృష్టకరం. ఐరాస కౌంటర్- టెర్రరిజం నివేదికలో స్పష్టమైన తప్పులు ఉన్నాయి. ఇటువంటి అసమర్థత ప్రపంచ సంస్థకు అపారమైన హాని కలిగిస్తుంది. దావూద్ ఒక మోస్ట్ వాంటెడ్ క్రిమినల్. అతడు పాకిస్థాన్‌లోనే ఉన్నాడు. అదే దేశంలో ఒసామా బిన్ లాడెన్‌ను గుర్తించి హతమార్చారు" అని రఘూ పూరీ పేర్కొన్నారు.దావూద్ ఇబ్రహీంకు చెందిన డీ-కంపెనీ భారత్‌కు చెందినదని ఐరాస ప్రతినిధి వ్యాఖ్యానించాన్ని రఘూ పూరీ తీవ్రంగా ఖండించారు. "2003లో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అల్-ఖైదాతో సంబంధాలు ఉన్నందున డీ-కంపెనీ అనే ఒక క్రిమినల్ గ్రూప్ నాయకుడిని బ్లాక్‌లిస్ట్‌లో చేర్చిందని ఐరాస తన తాజా నివేదికలో పేర్కొంది. ఈ ఒక్క లైన్‌ను విడిగా చదివితే, అసలు వాస్తవానికి భిన్నమైన చిత్రం కనిపిస్తుంది. ఆల్ ఖైదా, దావూద్ ఇబ్రహీం 1993 నుంచి భారత్‌లో జరిగిన ఉగ్రదాడుల కేసులో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు. ఈ విషయం 1267 ఆంక్షల వ్యవస్థ కింద అతడిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడానికి గల వివరణాత్మక సారాంశంలో స్పష్టంగా ఉంది. ఈ నిజాన్ని ఐరాస తాజా రిపోర్టులో పేర్కొనకపోవడం విచారకరం. ఐరాస ప్రతినిధుల ఇటువంటి అసమర్థత ఐక్యరాజ్యసమితికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. దావూద్ ఇబ్రహీం 2003 నాటి ఐరాస బ్లాక్‌లిస్ట్‌లో చేర్చడం కంటే చాలా ముందే భారత్ నుంచి పారిపోయాడు.జమ్ముకశ్మీర్, లద్ధాఖ్ గురించి ఐరాసలో పాకిస్థాన్ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపైనా రఘూ పూరీ స్పందించారు. ఈ రెండూ ప్రదేశాలు భారతదేశంలో అంతర్భాగాలని పునరుద్ఘాటించారు.

## విశాఖలో రోడ్డు ప్రమాదం.. గాయపడిన విద్యార్థులకు హోంమంత్రి అనిత సాయం



**విశాఖపట్నం, అక్టోబర్ 22:** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థులకు తక్షణ సాయం అందించి హోం మంత్రి అనిత మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. విశాఖలోని ఆరిలోవ హెల్త్ సిటీ బీఆర్టీఎస్ రోడ్డులో ప్రమాదం జరిగింది. విద్యార్థులతో వెళ్తున్న స్కూటీని బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. విశాఖపట్నం నుంచి బీఆర్టీఎస్ రోడ్డు మీదుగా పాయకరావుపేట వెళ్తుండగా ప్రమాదం జరిగింది. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న హోం మంత్రి వంగలపూడి అనిత.. రోడ్డు ప్రమాదాన్ని గమనించి వాహనాన్ని నిలిపివేశారు.హుటాహుటిన రోడ్డు ప్రమాద బాధితుల వద్దకు చేరుకున్నారు. వెంటనే ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు తక్షణ సాయం అందించారు. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు మంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

# కూటమి పార్టీల ఉమ్మడి ప్రకటన - ఎస్ఈసీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టీకరణ

**అమరావతి:** వైఎస్సార్సీపీ చేస్తోంది ఎన్నికలపై కుట్రలా? లేక ప్రజాస్వామ్యానికి పరీక్షలా? అని తెలుగు దేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మండిపడ్డారు. స్థానిక ఎన్నికలను అడ్డుకు నేందుకు వైఎస్సార్సీపీ పదేపదే ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఉమ్మడి ప్రకటనలో స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ప్రకటించారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాజకీయ వాతావరణం వేడెక్కిన వేళ, కూటమి పార్టీలు ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. 2024 ఎన్నికల్లో రాష్ట్ర పునర్నిర్మాణం నినాదంతో ప్రజల ముందుకు వెళ్లామని, ప్రజలు కూటమికి పాలనా బాధ్యతలు అప్పగించారని నేతలు గురు చేశారు. గత రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థలు బలోపేతమైతేనే, రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.59 సార్లు కోర్టుల్లో పిటిషన్లు: స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా 16వ ఆర్థిక సంఘం,



కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను పొందేందుకు అవకాశం ఉంటుందని చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ తెలిపారు. నిర్ణీత గడువులోగా ఎన్నికలు పూర్తి చేసి, స్థానిక సంస్థల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలన్నదే తమ సంకల్పమని వెల్లడించారు. ఎన్నికలను అడ్డుకునేందుకు వైఎస్సార్సీపీ ఇప్పటివరకు వివిధ కోర్టుల్లో 59 సార్లు పిటిషన్లు వేసిందని వారు ఆరోపించారు. అడ్డంకులన్నీ తొలగి ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలోనూ పలు ప్రాంతాల్లో హింసను ప్రేరేపించడం, పోలీసులపై దాడులకు పాల్పడటం, ప్రజల కోసం నిర్మించిన రహదారులను తవ్వేయడం వంటి చర్యలకు దిగిందని విమర్శించారు. ఎస్ఈసీ తీసుకునే ఏ నిర్ణయాన్నైనా గౌరవిస్తాం: గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల తీరును కూడా కూటమి అధినేతలు తమ ప్రకటనలో ప్రస్తావించారు. అప్పట్లో ప్రతిపక్షాలు నామినేషన్లు వేయకుండా భయభ్రాంతులకు గురిచేశారని, బలవంతపు ఏకగ్రీవాలతో పాటు ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నాటి ఎన్నికల స్వయంగా కేంద్రానికి లేఖ రాయడాన్ని గుర్తుచేశారు. తనకు భద్రత కల్పించాలని నాటి ఎస్?ఈసీ చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం ప్రత్యేక బలగాలతో భద్రత కల్పించిందని తెలిపారు. ప్రస్తుత ఎన్నికలు ధర్మబద్ధంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలన్నదే కూటమి అభిమతమని నేతలు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, శాంతియుత వాతావరణం కోసం తమ వంతు సహకారం అందిస్తామని ప్రకటించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకునే ఏ నిర్ణయాన్నైనా గౌరవిస్తామని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిగి, ప్రజలు మంచి నాయకులను ఎన్నుకోవాలని, ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు అందాలన్నదే కూటమి లక్ష్యమని ఉమ్మడి ప్రకటనలో కూటమి అధినేతలు వెల్లడించారు.

# వైఎస్ అవినాశ్ రెడ్డి అరెస్ట్.. తీవ్ర ఉద్రిక్తత

**అమరావతి:**పరిషత్ ఎన్నికల నామినేషన్ల వేళ కడపలో తీవ్ర ఉద్రిక్తత పులివెందుల వెళ్తుండగా మార్గమధ్యంలో అరెస్ట్ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించబోమని పోలీసుల హెచ్చరిక ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల పర్వం అగ్గి రాజేస్తోంది. నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన నాటి నుంచే మొదలైన ఉద్రిక్తతలు ఈరోజు తార స్థాయికి చేరాయి. వైసీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని పోలీసులు కాసేపటి క్రితం అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామంతో కడప జిల్లాలో ఒక్కసారిగా రాజకీయ వేడి భగ్గుమంది.అసలేం జరిగింది? జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా పులివెందుల నియోజకవర్గంలో ఉద్రిక్తతలు తలెత్తవచ్చని నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో, కడప నుంచి పులివెందులకు బయలుదేరిన ఎంపీ అవినాశ్ రెడ్డి, వైఎస్ ప్రకాశ్ రెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి తదితరులను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా పులివెందులకు వెళ్లరాదని సూచించారు.అయితే, తమ నియోజకవర్గానికి తాము వెళ్లకుండా అడ్డుకోవడం ఏమిటని ఎంపీ అవినాశ్ రెడ్డి పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో పోలీసులకు, వైసీపీ నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండటంతో... శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ముందస్తు అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించి, అవినాశ్ రెడ్డి సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోసమాచారంతోనే ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాం. ఏ పార్టీకి చెందిన వారైనా



సరే, ఘర్షణలకు ఆస్కారం ఇసేఅదుపులోకి తీసుకోవాల్సి తీసుకున్నారు. ఈ ఘటనపై జిల్లా ఉపేక్షించేది లేదు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలుజరపడమే మా లక్ష్యం. ఇందులో భాగంగానే నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ స్పందిస్తూ... "ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్న పక్కా సమాచారంతోనే ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాం. ఏ పార్టీకి చెందిన వారైనా సరే, ఘర్షణలకు ఆస్కారం ఇస్తే ఉపేక్షించేది లేదు. జరపడమే మా లక్ష్యం. ఇందులో భాగంగానే నేతలను అదుపులోకి తీసుకోవాల్సి వచ్చింది" అని స్పష్టం చేశారు.

## అస్వస్థతకు గురైన యనమల రామకృష్ణుడు.. వైద్యులకు ఫోన్ చేసిన సీఎం చంద్రబాబు



**కాకినాడ జిల్లా:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య సమస్యలతో ఒక్కసారిగా అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. కాకినాడలోని ఓ ప్రైవేట్‌లో చేర్పించగా.. పరీక్షించిన వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించారు. వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి యనమల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.మరోవైపు, రాజ్యసభ ఎంపీ సానా సతీశ్ ఆస్పత్రి వద్దకు చేరుకుని వైద్య చికిత్సను పర్యవేక్షిస్తున్నారు. టీడీపీ సీనియర్ నేత యనమల అస్వస్థతకు గురికావడంతో ఆయన అభిమానులు, టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున ఆస్పత్రి వద్దకు చేరుకుంటున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ల.. హఠాత్తుగా అనారోగ్యానికి గురికావడంతో పార్టీ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది.

## ఏపీ సీఎస్ సాయిప్రసాద్ పదవీకాలం పొడిగించిన ప్రభుత్వం

**అమరావతి, అక్టోబరు 22 :**
ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ పదవీకాలాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ ఏడాది నవంబర్ 30వ తేదీన ఆయన పదవి విరమణ చేయాల్సి ఉన్న విషయం తెలిసిందే. ఈ మేరకు సాయిప్రసాద్ పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని డీఓపీటీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తిపై



సాయిప్రసాద్ పదవీకాలాన్ని ఆరు నెలల పాటు డీఓపీటీ పొడిగించింది. దీంతో వచ్చే ఏడాది మే 30వ తేదీ వరకు చీఫ్ సెక్రటరీగా సాయిప్రసాద్ కొనసాగనున్నారు.

# విజయసాయి రెడ్డి ఇంటికి వైఎస్ షర్మిల.. రాజకీయ వర్గాల్లో ఆసక్తి

**అమరావతి:**తన కుమార్తె వివాహానికి హాజరు కావాలని ఆహ్వానం జగన్‌తో విభేదించిన ఇద్దరు నేతల భేటీతో మొదలైన చర్చ భవిష్యత్తులో ఇద్దరూ కలిసి పనిచేస్తారనే ఊహాగానాలు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో వైసీపీలో కీలక నేతలుగా పని చేసి, ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి రాజకీయంగా దూరంగా ఉంటున్న ఈ ఇద్దరు భేటీ కావడం ఏపీ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది.బుధవారం విజయసాయి రెడ్డి ఇంటికి వెళ్లిన షర్మిల, తన కుమార్తె అంజలి వివాహ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. కుటుంబసమేతంగా వివాహానికి



హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య స్నేహపూర్వక సంభాషణ జరిగింది. షర్మిల ఉద్దేశం వివాహ ఆహ్వానం అందజేయడం అయినప్పటికీ రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీరిద్దరి భేటీకి రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది. విజయ సాయి రెడ్డి వైసీపీని వీడిన తర్వాత జగన్‌మోహన్ రెడ్డిపైనా, ఆ పార్టీ విధానాలపైనా తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. నిజమైన రెడ్డి సామాజికవర్గానికి న్యాయం జరగలేదని ఆరోపిస్తూ, త్వరలో కొత్త పార్టీ పెట్టనున్నట్లు కూడా ఆయన ప్రకటించారు.కాగా, షర్మిల అందించిన వెడ్డింగ్ ఇన్విటేషన్‌పై విజయసాయి ఎక్స్ వేదికగా స్పందించారు. "డాక్టర్ వైయస్సార్‌గారి మనుమరాలు, శ్రీమతి షర్మిలమ్మ కుమార్తె అయిన "చిరంజీవి అంజిలి" 'ఇచ్చి కుటుంబ సమేతంగా వచ్చి వధూవరులను ఆశీర్వదించాల్సిందిగా శ్రీమతి షర్మిలమ్మ ఈరోజు ఆహ్వానించారు" అని విజయసాయి పేర్కొన్నారు.

# తిరుమలలో ఘనంగా శ్రీమలయప్పస్వామివారి పార్వేట ఉత్సవం

**తిరుమల:**తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల మరుసటి రోజు నిర్వహించే సంప్రదాయ పార్వేట ఉత్సవం బుధవారం వైభవంగా జరిగింది. సాధారణంగా మకర సంక్రాంతి మరుసటిరోజైన కనుమ పండుగనాడు పార్వేట ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే అధికమాసం కారణంగా నిర్వహించిన నవరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం కూడా ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.బుధవారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తుండటంతో, శ్రీవారికి ప్రాతఃకాల ఆరాధన పూర్తయిన తర్వాత శ్రీమలయప్పస్వామివారిని తిరుచ్చిపై ఊరేగింపుగా వైభవోత్సవ మండపానికి తీసుకొచ్చారు. అక్కడ ఆరాధన, నివేదన, హారతి సమర్పించారు. అనంతరం ఉభయదారులు, తాళ్లపాకవారు, మఠం వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం మర్యాదలు నిర్వహించారు. ఆ తర్వాత



శ్రీ మలయప్పస్వామివారు పార్వేట మండపం నుంచి మహాద్వారానికి చేరుకున్నారు. హాతీరాంజీ మఠానికి చెందిన బెత్తాన్ని స్వీకరించి ఆలయ సన్నిధికి వేంచేయడంతో పార్వేట ఉత్సవం ముగిసింది.ముగిసిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు: తిరుమలలో 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం రాత్రి బంగారు తిరుచ్చి ఉత్సవంతో ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు శ్రీరామపట్టాభిషేకం అలంకారంలో మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల వరకు పల్లకి ఉత్సవం నిర్వహించారు.అనంతరం శ్రీభూవరాహస్వామి ఆలయ ముఖమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి వారికి, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకించారు. మంగళ వాయిద్యాల నడుమ, పండితుల వేదఘోష మధ్యన శ్రీవారి పుష్కరిణిలో అర్చకులు సుదర్శన చక్రాన్ని పవిత్ర జలంలో ముంచి స్నానం చేయించారు. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీవారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ కార్యక్రమాల్లో పెదజీయర్‌స్వామి, చినజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం.రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మూల్యాంకనం కేసులో సోదాలకు ఈడీ సిద్ధం




**అమరావతి:** ఏపీపీఎస్సీ గ్రూప్-1 మూల్యాంకనం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు వివరాలతోపాటు అందుకు సంబంధించిన ఆధారాలను ఏపీ పోలీసుల నుంచి ఇప్పటికే ఈడీ అధికారులు సేకరించారు. వీటి ఆధారంగా సోదాలు చేపట్టేందుకు ఆ అధికారులు సిద్ధమవుతున్నారు. 2025, ఏప్రిల్‌లో విజయవాడ సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు ఆధారంగా ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అక్టోబర్10వ తేదీన మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ అధికారులు కేసు నమోదు చేసిన విషయం విదితమే.వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా విశ్రాంత ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుపై ప్రధానంగా ఆరోపణలు వచ్చాయి. గుంటూరు సమీపంలోని ఓ ప్రైవేట్ రిసార్ట్‌లో ఈ పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనం జరిపినట్లు విమర్శలు వచ్చాయి.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
శుక్రవారం,
అక్టోబర్ 23 2026

# వైభవ్ సూర్యవంశీకి టీమిండియా తలుపులు మూసుకుపోయాయా

భారత టీ20 జట్టు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి సంబంధించి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ముందు మీడియాతో మాట్లాడిన శ్రేయస్ ఈ యువ బ్యాటర్ నేరుగా తుది జట్టులోకి రావడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం జట్టులో అభిషేక్ శర్మ, సంజు శాంసన్ వంటి స్టార్ ఓపెనర్లు అగ్రస్థానంలో నిలకడగా రాణిస్తూ భారీగా పరుగులు సాధిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో ప్రపంచకప్ విజయాల్లోనూ వీరు కీలక పాత్ర పోషించడంతో వెంటనే ఓపెనింగ్ జోడీని మార్చడం కుదరదని ఆయన తేల్చిచెప్పారు. అవగాహన కోసమే జట్టులో ఎంపికఅయితే వైభవ్ సూర్యవంశీ జట్టులో ఉండటం చాలా ముఖ్యమని, డ్రెస్సింగ్ రూమ్‌లో అతని ఉనికి సానుకూల వాతావరణాన్ని ఇస్తుందని శ్రేయస్ అభిప్రాయపడ్డారు. ఈ పర్యటన ద్వారా ఆ కుర్రాడికి విదేశీ పిచ్‌లు, అక్కడి కఠినమైన వాతావరణ పరిస్థితులపై పూర్తి అవగాహన వస్తుందని పేర్కొన్నారు. "ఇక్కడ ఎలా ఆడాలో నేర్చుకుంటే భవిష్యత్తులో అతను మరింత మెరుగ్గా సన్నద్ధం కావడానికి ఈ అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుంది" అని శ్రేయస్ వివరించారు. రాబోయే కాలంలో సరైన సమయం వచ్చినప్పుడు వైభవ్‌కు తగిన అవకాశాలు లభిస్తాయని ఆయన భరోసా ఇచ్చారు. న్యూజిలాండ్ పిచ్‌లపై సవాళ్లుభారత జట్టు సాధారణంగా స్వదేశంలో




ఫ్లాట్ పిచ్‌లపై ఆడేందుకు అలవాటు పడిందని, అయితే న్యూజిలాండ్‌లో పేస్ బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌లు, చలి వాతావరణం ఉంటాయని శ్రేయస్ గుర్తుచేశారు. కివీస్ గడ్డపై వారి సొంత మైదానాల్లో ఆడటం ఎప్పుడూ సవాలుతో కూడుకున్నదే అయినప్పటికీ, తమ జట్టు త్వరగా పరిస్థితులకువారి సొంత మైదానాల్లో ఆడటం ఎప్పుడూ అలవాటు పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇంగ్లాండ్ టూర్‌లోనూ తాము అడాప్ట్ అయిన వైనాన్ని ఆయన ఉదాహరణగా చెప్పారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఫ్లెక్సిబిలిటీజట్టులో బ్యాటింగ్ స్థానాల మార్పు గురించి మాట్లాడుతూ.. మ్యాచ్ పరిస్థితులకు తగ్గట్టుగా ఎవరైనా ఏ నంబర్‌లోనైనా బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా ఉండాలని శ్రేయస్ స్పష్టం చేశారు. ఇషాన్ కిషన్ వంటి ఆటగాళ్లు మూడో స్థానంలో అద్భుతంగా రాణిస్తున్నందున తాను అనవసరంగా పైకి రావాలని ప్రయత్నించనని చెప్పారు. జట్టులో అద్భుతమైన బెంచ్ బలం ఉండటం వల్ల ఆటగాళ్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నెలకొందని, ఇది జట్టు విజయాలకు మరింత దోహదపడుతుందని కెప్టెన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఈ-ముద్ర సంస్థలో భద్రతా లోపాలపై మరో అప్డేట్.. అసలు ఏం జరిగింది..?

ఈ-ముద్ర సంస్థకు చెందిన పబ్లిక్ కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యవస్థలో భద్రతాపరమైన ఘటనలు చోటుచేసుకున్నట్లు వస్తున్న వార్తలు కలకలం రేపుతున్నాయి. సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చనే జరుగుతోంది. ఈ క్రమంలో ఈ ఘటనపై మరో అప్డేట్ వచ్చింది. ఈ-ముద్ర సంస్థలోని భద్రతా లోపాలు చోటుచేసుకున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించి. దీనిపై దర్యాప్తు చేపట్టేందుకు ఒక ప్రత్యేక టీమ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ సంస్థ ప్రధానంగా డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్లు, మాఅస్త్రఅ సేవలు అందిస్తోంది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖపరిధిలోని కంట్రోలర్ ఆఫ్ సర్టిఫైయింగ్ అథారిటీస్ (జజూా) ఆధ్వర్యంలో ఈ సేవలను ఆ సంస్థ నిఅందిస్తో ంది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ వెబ్ బ్రౌజర్లు, ఆపరేటింగ్ సిస్టమ్‌లుకు డిజిటల్ సర్టిఫికెట్లను కూడా ఈ-ముద్ర సంస్థ జారీ చేస్తోంది. వెబ్‌సై ట్లతో పాటు సాఫ్ట్‌వేర్, ఆన్‌లైన్ సమాచారానికి భద్రతను అందించడంలో ఈ సర్టిఫికెట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సంస్థ అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్లు స్వతంత్ర ఆడిట్‌లు నిర్వహించే సేవలు కూడా ప్రధానంగా




అందిస్తోంది. అయితే స్వతంత్ర ఆడిట్లు నిర్వహించే విభాగంలో భద్రతా లోపలు బయటపడ్డాయని వార్తలు వస్తున్నాయి. దీనితో కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖకు అందించే సేవలతో సంబంధం లేదని అంటున్నారు. దీని ప్రభావంతో భారత్‌లోని వెబ్ సైట్లు, అప్లికేషన్లపై ఉండదని చెబుతోంది. ఈ భద్రతా లోపాలను నివారించేందుకు కేంద్రం మంత్రిత్వశాఖతో కలిసి ఈ-ముద్ర పనిచేస్తోంది. భద్రతా లోపాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించగా.. దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలను బయటకు రానన్నాయి.

అసలు వివాదం ఏంటి..? ఈ-ముద్ర అనేది భారత్‌కు చెందిన ఒక ప్రముఖ సైబర్ సెక్యూరిటీ కంపెనీ. వెబ్ సైట్లు, ఆన్‌లైన్ సేవలకు డిజిటల్ సర్టిఫికేట్లను ఇది జారీ చేస్తోంది. అలాగే డిజిటల్ గుర్తింపు, అథెంటికేషన్‌కు సంబంధించిన సేవలు అందిస్తోంది. ఈ సర్టిఫికేట్లు వెబ్‌సైట్లకు

# ఒకే ఈవెంట్‌లో మూడు పతకాలు.. పారా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ల హవా




జపాన్‌లో జరుగుతున్న 2026 పారా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. మూడో రోజు కూడా పతకాల వేట కొనసాగిస్తూ భారత్ తన ఖాతాలో 47 పతకాలు వేసుకుంది. ఇందులో 12 స్వర్ణాలు, 17 రజతాలు, 18 కాంస్యాలు ఉన్నాయి. దీంతో పతకాల పట్టికలో ఐదో స్థానానికి చేరుకుంది. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగంలో భారత క్రీడాకారులు వరుస విజయాలతో ఆకట్టుకుంటున్నారు. ఒకే ఈవెంట్‌లో మూడు పతకాలు సాధించడం, హైజంప్‌లో గేమ్స్ రికార్డు నెలకొల్పడం ప్రత్యేకతగా నిలిచాయి. 2.05 మీటర్ల జంప్‌తో ప్రవీణ్ కుమార్‌కు స్వర్ణంపురుషుల హైజంప్ ౹64 విభాగంలో భారత అథ్లెట్ ప్రవీణ్ కుమార్ 2.05 మీటర్ల ఎత్తు దూకి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ ప్రదర్శనతో పారా ఆసియా క్రీడల రికార్డును కూడా తిరగరాశాడు. ఇదే విభాగంలో భారత్‌కు చెందిన బంటి 1.92 మీటర్లు దూకి సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. దీంతో ఒకే ఈవెంట్‌లో భారత్‌కు స్వర్ణం, రజతం రెండూ దక్కాయి. మరోవైపు పురుషుల షాట్‌పుట్ ఖీ46 విభాగంలో సచిన్ ఖిలారీ 15.87 మీటర్ల దూరం గుండు విసిరి స్వర్ణం సాధించాడు. మహ్మద్ యాసిర్ 15.06 మీటర్లతో రజతం, ప్రవీణ్ 14.94 మీటర్లతో కాంస్యం గెలుచుకున్నారు. ఈ విభాగంలోని మూడు పతకాలూ భారత అథ్లెట్లకే దక్కడం విశేషం. ఆయుష్ వర్మకు స్వర్ణంపురుషుల షాట్‌పుట్ ఖీ53 ఫైనల్లో ఆయుష్ వర్మ 8.16 మీటర్ల దూరం గుండు విసిరి బంగారు పతకం అందుకున్నాడు. ఇదే పోటీల్లో అతడికి ఇది రెండో పతకం. అంతకుముందు జావెలిన్ త్రో ఖీ53/54 విభాగంలో కాంస్యం సాధించాడు. మహిళల షాట్‌పుట్ ఖీ34 విభాగంలో భారత అథ్లెట్ భాగ్యశ్రీ జాదవ్ 8.19 మీటర్ల దూరం గుండు విసిరి రజతం గెలుచుకుంది. పురుషుల 100 మీటర్ల ౹35 పరుగులో అనుభవ్ చౌదరి 12.72 సెకన్లలో లక్ష్యాన్ని చేరి కాంస్య పతకం సాధించాడు. ఈ ప్రదర్శన అతడి వ్యక్తిగత అత్యుత్తమ సమయంగా కూడా నిలిచింది. ఆర్చరీలో శీతల్ దేవి, పాయల్

# కేంద్ర ప్రభుత్వం సూపర్ స్కీమ్.. ప్రతీ నెలా మీ అకౌంట్లోకి డబ్బులు.. 5 ఏళ్ల పాటు మాత్రమే..

పోస్ట్ ఆఫీస్‌లో అనేక పొదపు పథకాలు అనేవి ఉన్నాయి. వీటిల్లో దేశవ్యాప్తంగా కోట్లాది మంది పొదుపు చేసుకుంటున్నారు. తక్కువ ఆదాయంతో ఎక్కువ పెట్టుబడి వీటిల్లో సంపాదించవచ్చు. కేంద్ర ప్రభుత్వ మీ డబ్బులుకు గ్యారెంటీ కూడా అందిస్తోంది. దీని వల్ల మీ నగదుకు పూర్తిగా భద్రత లభిస్తుంది. బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే వీటిల్లో ఎక్కువ వడ్డీ లభిస్తుంది. దీంతో ఎలాంటి రిస్క్ లేని ఆదాయం కావాలనుకునేవారు పోస్టాఫీసు స్కీముల్లో పెట్టబడులు పెడుతూ ఉంటారు. గ్రామస్థాయి వరకు పోస్టాఫీస్ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో సమీపంలోని పోస్టాఫీస్‌కు వెళ్లి సులువుగా మీరు పెట్టుబడులు పెట్టవచ్చు. అయితే పోస్టాఫీసులో అందుబాటులో ఉన్న పథకాల్లో బాగా పాపులర్ అయిన స్కీమ్ ఉన్నాయి. అందులో ఒకటి పోస్టాఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్ (గూవీ×ూ) ఒకటి. కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే ఒక ప్రముఖ పొదుపు పథకం ఇది. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే స్థిరమైన నెలవారీ వడ్డీ ఆదాయం పొందవచ్చు. ఈ స్కీమ్ ప్రయోజనాలు ఏంటో చూద్దాం. ప్రతీ నెలా ఆదాయం.. ఈ పథకం స్పెషాలిటీ ఏంటంటే.. ప్రతీ నెలా మీరు ఆదాయం పొందవచ్చు. మీరు జమ చేసిన డబ్బులపై ప్రతీ నెలా వడ్డీ జమ అవుతూ ఉంటుంది. ఉదాహరణకు మీరు ఒకేసారి రూ. 15 లక్షల పెట్టుబడి పెడితే ప్రతి నెలా రూ. 9,250 వరకు వడ్డీని సంపాదించవచ్చు. స్థిరమైన, సురక్షితమైన ఆదాయ వనరును కోరుకునే వారికి ఇది సురక్షితమైన స్కీమ్ అని చెప్పవచ్చు. చిన్న మొత్తాల పొదుపుతో కూడా నెలవారీ ఆదాయాన్ని పొందడానికి ఇది



సహాయపడుతుంది. పోస్ట్ ఆఫీసుల్లో మాత్రమే ఈ పథకం అందుబాటులో ఉంటుంది. మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, రిటైర్ అయిన ఉద్యోగులకు ఇది ఎంతో ప్రయోజనకంమైనదిగా చెప్పవచ్చు. ఈ పథకంలో కనీసం రూ1,000తో పెట్టుబడి ప్రారంభించవచ్చు. మీ ఆర్థిక స్తోమతను బట్టి రూ. 15 లక్షల వరకు జమ చేసుకోవచ్చు. ప్రస్తుతం పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ వార్షిక వడ్డీ రేటు 7.4 ఐదేళ్ల కాలానికి ప్రతి నెలా వడ్డీ మీ బ్యాంక్ అకౌంట్ల జమ అవుతూ ఉంటుంది. మీ ఆర్థిక అవసరాలను తీర్చడంలో ఈ నగదు సహాయపడతాయి. ప్రతీ నెలా మీ అకౌంట్లోకి నేరుగా వడ్డీ.. ఉదాహరణకు మీరు జాయింట్ ఖాతా తెరిచి గరిష్ట పరిమితి అయిన రూ. 15 లక్షలు డిపాజిట్ చేస్తే మీకు ఏడాదికి రూ. 1,11,000 వడ్డీ లభిస్తుంది. అంటే ప్రతి నెలా మీ ఖాతాలోకి రూ. 9,250 నేరుగా క్రెడిట్ శాతంగా ఉంది. ఒకేసారి పెట్టుబడి పెడితే ఐదేళ్ల కాలానికి ప్రతి నెలా వడ్డీ మీ బ్యాంక్ అకౌంట్ల జమ అవుతూ ఉంటుంది. మీ ఆర్థిక అవసరాలను తీర్చడంలో ఈ నగదు సహాయపడతాయి. ప్రతీ నెలా మీ అకౌంట్లోకి నేరుగా వడ్డీ.. ఉదాహరణకు మీరు జాయింట్ ఖాతా తెరిచి గరిష్ట పరిమితి అయిన రూ. 15 లక్షలు డిపాజిట్ చేస్తే మీకు ఏడాదికి రూ. 1,11,000 వడ్డీ లభిస్తుంది. అంటే ప్రతి నెలా మీ ఖాతాలోకి రూ. 9,250 నేరుగా క్రెడిట్ అవుతున్నట్లు లెక్క. ఒకవేళ మీరు రూ. 5 లక్షలు జమ చేస్తే నెలకు దాదాపు రూ. 3,083 వడ్డీ అందుతాయి. సింగిల్ ఖాతాలో రూ. 9 లక్షలు డిపాజిట్ చేస్తే.. నెలకు రూ. 5,550 వడ్డీ రూపంలో అందుతాయి. అయితే డిపాజిట్ చేసే అసలు మొత్తానికి ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80జ కింద ఎలాంటి పన్ను మినహాయింపు ఉండదు. ప్రతి నెలా వచ్చే వడ్డీని పూర్తిగా పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయంగా పరిగణిస్తారని చెప్పవచ్చు.

# 2031 వరకు కొత్త టోర్నీ లేనట్టే.. ఐసీసీకి షాకిచ్చిన బీసీసీఐ..?

క్రికెట్ క్యాలెండర్‌లో ఇప్పటికే ఉన్న అంతర్జాతీయ టోర్నమెం ట్లతో షెడ్యూల్ నిండిపోయింది. ఈ పరిస్థితుల్లో కొత్త పోటీలకు అవకాశం లేదని భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ స్పష్టం చేసినట్టు సమాచారం. దుబాయ్ లో జరిగిన ఐసీసీ క్రికెట్ ఆపరే షన్స్ వర్క్‌షాప్‌లో ఈ అంశంపై నెలల పాటు చర్చలు జరిగినా, కొత్త టోర్నమెంట్ ప్రతిపాదన లేకుండానే సమావేశం ముగి సింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆదాయాన్ని పెంచే మార్గాలపై ఐసీసీకి మెకిన్సే అండ్ కంపెనీ వ్యూహాత్మక నివేదిక ఇచ్చినట్టు తెలుస్తోంది. అందులో భాగంగా టీ20 ఫ్రాంచైజీ జట్లతో వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం, ఖాళీగా ఉన్న షెడ్యూల్ విండోల్లో నాలుగు దేశాల టీ20 టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం వంటి ఆలోచనలు పరిశీలనకు వచ్చాయి. ఈ ప్రతిపాదనలకు మూడు ప్రధాన క్రికెట్ బోర్డుల అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఆటగాళ్ల బిజీ షెడ్యూల్‌లో కొత్త టోర్నీలకు స్థలం లేదని అవి స్పష్టం చేశాయి. కొత్త పోటీని చేర్చాలంటే వన్డే ప్రపంచకప్, టీ20 ప్రపంచకప్



లేదా చాంపియన్స్ ట్రోఫీ వంటి ప్రస్తుత ప్రధాన టోర్నమెంట్లలో ఏదో ఒకదాన్ని తగ్గించాల్సి ఉంటుందని పేర్కొన్నాయి. అలాంటి మార్పు సాధ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఇక ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్‌లో వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (ఔజ)కు సంబంధించి మార్పు వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది నుంచి డబ్ల్యూటీసీని 9 జట్లతో ఉన్న ప్రస్తుత ఫార్మాట్ నుంచి 12 జట్లకు పెంచే ఆలోచన ఉన్నట్టు సమాచారం. ఆఫ్ఘనిస్థాన్, ఐర్లాండ్, జింబాబ్వేలను కూడా టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో చేర్చే అవకాశం ఉంది. దీనిపై ఐసీసీ ఇంకా అధికారిక ప్రణాళికను సభ్య బోర్డులకు పంపలేదు. 2031 వరకు భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ తమ ద్వైపాక్షిక షెడ్యూళ్లను ఖరారు చేసుకున్నట్టు నివేదిక పేర్కొంది. 2027 ఇంగ్లిష్ సమ్మర్‌లో తదుపరి డబ్ల్యూటీసీ యాషెస్‌తో ప్రారంభం కానుంది. 2028 ఆరంభంలో

# మహిళలకు అదిరిపోయే గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పట్టాయి. రికార్డు స్థాయిలో ధరలు దిగి రావడంతో కొనుగోలుదారులకు భారీ ఊరటనిచ్చాయనే చెప్పాలి. తాజాగా అక్టోబర్ 22న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,33,890 వద్ద ట్రేడవుతోంది. అదే వెండి ధర కిలోకు రూ. 2,29,900 వద్ద కొనసాగుతోంది.

బుధవారం ఫ్యూచర్స్ ట్రేడ్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ. 509 మేర తగ్గి రూ. 1,46,010కి చేరింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో, డిసెంబర్ డెలివరీ బంగారం ధర 10 గ్రాములకు రూ. 509 (అంటే 0.35 శాతం) తగ్గి రూ. 1,46,010 వద్ద ట్రేడ్ అవుతోంది. మరోవైపు, ఫ్యూచర్స్ ట్రేడ్‌లో కిలో వెండి ధరలు రూ. 2,124 మేర తగ్గి రూ. 2,09,361కి చేరాయి. ప్రధాన నగరాల్లో ధరల వివరాలు: హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,33,890 ఉందివిజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,33,890 ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,46,220 ఉండగా, 22



క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,34,040 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,33,890 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,33,890 ఉంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,46,070 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,33,890 ఉంది. అమెరికన్ డాలర్ బలపడటం కూడా బంగారానికి ఒక సవాలుగా నిలుస్తుంది. డాలర్ బలపడటం వల్ల, ఇతర కరెన్సీలలో బంగారం కొనుగోలు చేసే పెట్టుబడిదారులకు అది మరింత ఖరీదైనదిగా మారవచ్చు. ఇది అంతర్జాతీయ డిమాండ్‌పై ప్రభావం చూపవచ్చు.



## ఓటీటీలోకి వచ్చేసిన నాని సూపర్ హిట్ సినిమా 'ది ప్యారడైజ్'..

నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన సినిమా ' ది ప్యారడైజ్'. 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరి కాంబినేషన్ లో తెరకెక్కిన ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్టే పాటలు, గ్లింప్స్, ట్రైలర్ కూడా సూపర్ హిట్ అయ్యాయి. దీంతో రిలీజ్ కు ముందే నాని సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. అయితే సెప్టెంబర్ 24న ప్రపంచ వ్యాప్తంగా రిలీజైన ది ప్యారడైజ్ సినిమా అంచనాలు అందుకోలేకపోయిందని చెప్పవచ్చు. చాలా చోట్ల నాని సినిమాకు మిక్స్ డ్ టాక్ వచ్చింది. అయితే నాని నటన మాత్రం నెక్స్ట్ లెవెల్ అని చెప్పవచ్చు. అలాగే కలెక్షన్ కింగ్ మోహన్ బాబు శికంజా మాలిక్ అనే కరుడుగట్టిన విలన్ పాత్రలో భయపెట్టాడు.ఇక హీరోయిన్ కయాదు లోహర్ కూడా చాలా అందంగా కనిపించింది. మొత్తానికి ఓవరాల్ గా ది ప్యారడైజ్ సినిమాకు రూ. 180 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు తెలుస్తోంది. థియేటర్లలో సంచలన విజయం సాధించిన ది ప్యారడైజ్ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. ది ప్యారడైజ్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. 22వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నట్లు ఇది వరకే అధికారిక ప్రకటన కూడా వచ్చింది.అందుకు తగ్గట్టుగానే గురువారం అర్ధరాత్రి నుంచే ది ప్యారడైజ్ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లోనూ నాని సినిమా అందుబాటులో ఉంది.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ (ఎస్ఎల్వి సినిమాస్) బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ది ప్యారడైజ్ మూవీని నిర్మించారు. రాఘవ్ జుయేల్, సంపూర్ణేష్, ప్రియదర్శి, సోనాలి కులకర్ణి తదితరులు కీలక పాత్రలు పోషించారు. అనిరుధ్ ఈ మూవీకి స్వరాలు సమకూర్చారు. కాగా ది ప్యారడైజ్ థియేటర్ వెర్షన్ లో తొలగించిన సన్నివేశాలను ఓటీటీ వెర్షన్ లో జోడిస్తున్నట్లు ఇంతకు ముందు వార్తలు వచ్చాయి. అలాగే ఒక పాటను కూడా యాడ్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. మరి ఓటీటీ వెర్షన్ లో ఏమైనా మార్పులు చేశారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. ఇక ది ప్యారడైజ్ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ సినిమా కథ 1980ల నాటి సికింద్రాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సమాజంలో ఎలాంటి గుర్తింపు, కనీస పౌరసత్వ హక్కులు లేని 'సవారీ' అనే ఒక సంచార తెగకు చెందిన ప్రజల కథ ఇది. ఆ ప్రాంతాన్ని శాసిస్తూ, ఆ ప్రజలను బానిసలుగా చూస్తుంటారు షికంజా మాలిక్ (మోహన్ బాబు), అతని కొడుకు విక్రమ్ మాలిక్ (రాఘవ్ జుయల్) . వీరి అణచివేతపై ఆ తెగకు చెందిన సమ్మక్క (సోనాలి కులకర్ణి) అనే మహిళ మొదటిసారి తిరుగుబాటు చేస్తుంది. అలాగే ఆమె కొడుకు జడల్ (నాని) మాలిక్ శాసిస్తూ, ఆ ప్రజలను బానిసలుగా చూస్తుంటారు షికంజా మాలిక్ (మోహన్ బాబు), అతని కొడుకు విక్రమ్ మాలిక్ (రాఘవ్ జుయల్) . వీరి అణచివేతపై ఆ తెగకు చెందిన సమ్మక్క (సోనాలి కులకర్ణి) అనే మహిళ మొదటిసారి తిరుగుబాటు చేస్తుంది. అలాగే ఆమె కొడుకు జడల్ (ఎదారుణాలపై తిరుగుబాటు బావుటా ఎగురవేస్తాడు. తన జాతి ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం

సినీ ఇండస్ట్రీలో కొన్ని సినిమాలు ఒకరి కెరీర్‌ను పూర్తిగా మార్చేస్తుంటాయి. మరికొన్ని చిత్రాలు నటీనటుల జీవితాల్లో ప్రత్యేకమైన జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. అలాంటి సినిమాల్లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన 'గీత గోవిందం' ఒకటి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకోవడమే కాకుండా.. ఈ జోడీకి ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన క్రేజ్‌ను తీసుకొచ్చింది. అయితే ఈ సినిమాలో మొదట హీరోయిన్‌గా మరో నటిని అనుకున్నారట. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటించిన గీత గోవిందం 2018లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. పరశురామ్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో విజయ్, రష్మిక కెమిస్ట్రీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాతోనే వీరిద్దరి ఆన్‌స్క్రీన్ జోడీకి మంచి గుర్తింపు లభించింది. అయితే ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం మొదట నటి ఐశ్వర్య అర్జున్‌ను సంప్రదించినట్లు ఆమె వెల్లడించడం ఆసక్తికరంగా మారింది.

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటించిన గీత గోవిందం 2018లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. పరశురామ్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో విజయ్, రష్మిక కెమిస్ట్రీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాతోనే వీరిద్దరి ఆన్‌స్క్రీన్ జోడీకి మంచి గుర్తింపు లభించింది. అయితే ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం మొదట నటి ఐశ్వర్య అర్జున్‌ను సంప్రదించినట్లు ఆమె వెల్లడించడం ఆసక్తికరంగా మారింది.

ప్రముఖ నటుడు అర్జున్ సర్జా కుమార్తె అయిన ఐశ్వర్య అర్జున్.. తన సినిమాల ప్రమోషన్ల సందర్భంగా గీత గోవిందం గురించి మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. ఈ సినిమా తన ఖాతాలో పడాల్సిందని, కొన్ని కారణాల వల్ల ఆ అవకాశం చేజారిపోయిందని ఆమె చెప్పినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఈ చిత్రానికి పలువురిని పరిశీలించి చివరకు రష్మిక మందన్నను ఎంపిక చేశారు. గీత గోవిందం సినిమా తనకు దక్కకపోవడంపై ఐశ్వర్య అర్జున్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.ప్రముఖ నటుడు అర్జున్ సర్జా కుమార్తె అయిన ఐశ్వర్య అర్జున్.. తన సినిమాల ప్రమోషన్ల సందర్భంగా గీత గోవిందం గురించి మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. ఈ సినిమా తన ఖాతాలో పడాల్సిందని, కొన్ని కారణాల వల్ల ఆ అవకాశం చేజారిపోయిందని ఆమె చెప్పినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఈ చిత్రానికి పలువురిని పరిశీలించి చివరకు రష్మిక మందన్నను ఎంపిక చేశారు. గీత గోవిందం సినిమా తనకు దక్కకపోవడంపై ఐశ్వర్య అర్జున్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.తాను చేయలేకపోయిన కొన్ని సినిమాలు ఆ తర్వాత పెద్ద విజయాలు సాధించాయని ఆమె పేర్కొంది. దీంతో విజయ్ దేవరకొండ పక్కన రష్మిక స్థానంలో ఐశ్వర్య నటించి ఉంటే ఎలా ఉండేదనే చర్చ అభిమానుల్లో మొదలైంది. ఇక

## ఆ సినిమా నేను చేయాల్సింది.. కానీ మిస్ అయ్యా..





## ప్రభాస్ బర్త్ డేకు అదిరిపోయే ట్రీట్.. ఫౌజీ అప్డేట్ ఇచ్చిన నిర్మాత..

మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్ నిర్మాణంలో తెరకెక్కుతున్న "దొంగ నా కొడుకు" చిత్రం టీజర్ విడుదల కార్యక్రమం సినీ వర్గాలలో ఆసక్తిని రేకెత్తించింది. ఈ సందర్భంగా నిర్మాత వై. రవి శంకర్ మాట్లాడుతూ, ఈ చిత్రం నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతుందని అధికారికంగా ప్రకటించారు. చిల్డ్రన్స్ డేకి ముందు విడుదల కావడంతో ఈ సినిమాకు మంచి ఆదరణ లభిస్తుందని, భారీ విజయం సాధిస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. దర్శకుడు శ్రీను కంబాల రూపొందించిన కథ హాస్యాన్ని ప్రధానంగా నిలుపుకుంటుందని, కథ వినగానే చాలా సంతోషించామని తెలిపారు. యువ కథానాయకుడు మౌళి తన క్యారెక్టరైజేషన్‌తో సినిమా అంతటా ప్రేక్షకులను అలరిస్తారని, టైటిల్‌కు తగ్గట్లుగా అతను చేసే అల్లరి చిల్లరి పనులు సరదాగా ఉంటాయని పేర్కొన్నారు. "లిటిల్ హార్ట్స్" తర్వాత మౌళి సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని చెప్పారుమైత్రీ మూవీ మేకర్స్ సంస్థ విభిన్నమైన జోనర్‌లలో సినిమాలు నిర్మిస్తూ వస్తోంది. రవి శంకర్ మాట్లాడుతూ, "ఇదివరకు ఒక ఎమోషనల్ సినిమా అయ్యింది. ఇమ్మీడియట్‌గా విడుదలైన రణబలి ఒక చరిత్ర, ఒక ధీరుడి కథ అయ్యింది. అలాగే నెక్స్ట్ ఈ ఫ్రైడే విడుదలయ్యే 401 ఒక హారర్ కథ. ఆ లెక్కన వెంటనే విడుదల చేసే దొంగ నా కొడుకు ఒక ఎంటర్టైన్మెంట్ కథ. ఇలా డిఫరెంట్ జోనర్స్ సినిమాలు వరుసనే అలా రావటం మా సంస్థలో కూడా చాలా ఆనందంగా ఉంది. అంటే అన్ని రకాల జోనర్లను టచ్ చేస్తున్నాం" అని తమ నిర్మాణ సంస్థ వైవిధ్యాన్ని నొక్కి చెప్పారు. "దొంగ నా కొడుకు" థియేటర్లలో పెద్ద విజయం సాధిస్తుందని, ప్రేక్షకులు తప్పకుండా చూడాలని కోరారు.ఈవెంట్ సందర్భంగా మీడియా ప్రతినిధులు, ప్రభాస్ నటిస్తున్న "ఫౌజీ", రామ్ చరణ్ 17వ సినిమా గురించిన అప్‌డేట్‌ల కోసం రవి శంకర్‌ను అడిగారు. దీనిపై స్పందిస్తూ, అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా "ఫౌజీ" సినిమా కథ, హీరో పాత్ర గురించి తెలియజేసే ఒక చిన్న వీడియోను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇది "బాహుబలి" లాంటి పెద్ద ఎక్స్పెక్టేషన్స్‌తో కాకుండా, కేవలం సినిమా నేపథ్యం, పాత్ర పరిచయం కోసం

## ఆ ఒక్క పని చేయకపోవడమే బెస్ట్.. డబ్బు సంపాదనలో ఇదే మంచి సలహా..



ప్రముఖ నటుడు, రచయిత హర్షవర్ధన్ ఇటీవలి ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో డబ్బు, ఆర్థిక నిర్వహణ, కుటుంబ సంబంధాలపై తన వ్యక్తిగత అభిప్రాయాలను, అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా, ఆర్థిక భద్రత, తల్లిదండ్రులతో అనుబంధంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఆకట్టుకున్నాయి. హర్షవర్ధన్ తన జీవితంలో జువీ×లకు ప్రాధాన్యత ఇవ్వరని స్పష్టం చేశారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసేటప్పుడు మొత్తం చెల్లించి కొనుగోలు చేయడానికే తాను ఇష్టపడతానని తెలిపారు. అయితే, ఇది ఆర్థికంగా సరైన పద్ధతి కాదని ఇటీవలి కాలంలో గ్రహించానని పేర్కొన్నారు. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వంటి వాటి ద్వారా తాను ఆర్థిక విషయాలపై అవగాహన పెంచుకుంటున్నానని చెప్పారు. ఉదాహరణకు, పది లక్షల విలువైన కారును ఒకేసారి కొనే బదులు, కొంత డౌన్ పేమెంట్ చెల్లించి, మిగిలిన మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిగా పెడితే కాలక్రమేణా ఎక్కువ లాభం వస్తుందని, దానితో కారు దాదాపు ఉచితంగా వచ్చినట్టవుతుందని వివరించారు. తనకు ఆర్థిక భారం ఉండకూడదనేది ప్రధాన లక్ష్యమని, డబ్బు కోసం ఇష్టం లేని పనులు చేయకూడదనే సిద్ధాంతాన్ని పాటిస్తానని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం తాను ఇష్టం లేని పనులు చేస్తున్నా, అవి డబ్బు కోసం కాదని, మొహమాటమో లేక మరొక అవకాశమో కావచ్చని తెలిపారు.



## అనుపమ పరమేశ్వరన్‌పై క్రష్..

టాలీవుడ్‌లో తన అందంతో పాటు నటనతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తాజాగా ఈ ముద్దుగుమ్మపై తనకున్న అభిమానాన్ని ప్రముఖ పాటల రచయిత కాసర్ల శ్యామ్ ఆసక్తికరంగా వెల్లడించారు. అనుపమను మొదటిసారి చూసినప్పుడే క్రష్ ఏర్పడిందని చెబుతూ.. ఆమెను ఆరాధిస్తానంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. అనుపమ పరమేశ్వరన్, నరేష్ వీకే, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'క్రేజీ కల్యాణం'. బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రమోషన్లను చిత్ర బృందం వేగవంతం చేసింది. ఇటీవలే ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించగా.. తాజాగా 'క్రేజీ కల్యాణం బరాత్' పేరుతో మరో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.ఈ వేడుకకు హాజరైన ప్రముఖ లిరిసిస్ట్ కాసర్ల శ్యామ్.. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గురించి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనుపమ అంటే తనకు క్రష్ అని, ఆమెను మొదటిసారి చూసినప్పుడే మనసు పారేసుకున్నానని సరదాగా తన మనసులోని మాటను బయటపెట్టారు. అనుపమపై తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ కాసర్ల శ్యామ్ మరో ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ఆమెను తాను 'అఆ' అని పిలుస్తానని చెప్పారు. ఇందులో 'అ' అంటే అనుపమ అని, 'ఆ' అంటే ఆరాధన అని వివరించారు. దీంతో ఈ కార్యక్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సినీ వేడుకల్లో సెలబ్రిటీలు చేసే సరదా వ్యాఖ్యలు అప్పుడప్పుడు నెట్టింట వైరల్ అవుతుంటాయి. ఇప్పుడు కాసర్ల శ్యామ్ చేసిన వ్యాఖ్యలు కూడా అలానే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అనుపమపై తనకున్న క్రష్‌ను ఆయన వ్యక్తం చేసిన తీరు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. మరోవైపు, 'క్రేజీ కల్యాణం' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్లు కూడా అందరి అనుపమను తాను అంతలా ఆరాధిస్తానని చెబుతూ.. ఆమెకు తాను అభిమానిగా మారిపోయానని వెల్లడించారు.అంతేకాదు.. అనుపమకు నటనతో పాటు పాటలు పాడటంలోనూ మంచి ప్రతిభ ఉందని ప్రశంసించారు. ఆమె గాత్రాన్ని కూడా కాసర్ల శ్యామ్ కొనియాడారు. దీంతో ఈ కార్యక్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సినీ వేడుకల్లో సెలబ్రివ్యక్తం చేసిన తీరు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. మరోవైపు, 'క్రేజీ కల్యాణం' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్లు టీలు చేసే సరదా వ్యాఖ్యలు అప్పుడప్పుడు నెట్టింట వైరల్ అవుతుంటాయి. ఇప్పుడు కాసర్ల శ్యామ్ చేసిన వ్యాఖ్యలు కూడా అలానే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అనుపమపై తనకున్న క్రష్‌ను ఆయన వ్యక్తం చేసిన తీరు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. మరోవైపు, 'క్రేజీ కల్యాణం' విడుదలకు సిద్ధమవుతున్న ఎకూడా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మరి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన 'క్రేజీ కల్యాణం' ప్రేక్షకులను ఏ మేరకు అలరిస్తుందో చూడాలి.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224